# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :124 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 10-07-2024 | పేజీలు:4 వెల: 2.00


### హత్యకు గురైన బీఎస్పీ నేత కుటుంబాన్ని పరామర్శించిన సీఎం స్టాలిన్

తమిళనాడు (తమిళనాడు)లో హత్యకు గురైన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు (బీఎస్పీ చీఫ్) కె ఆర్మ్‌స్ట్రాంగ్ (కె ఆర్మ్‌స్ట్రాంగ్) కుటుంబాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ (ఎంకే స్టాలిన్) పరామర్శించారు. మంగళవారం ఉదయం ఆర్మ్‌స్ట్రాంగ్ నివాసానికి వెళ్లిన స్టాలిన్.. ఆయన చిత్ర పటం వద్ద పూలు ఉంచి అంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఆర్మ్‌స్ట్రాంగ్ శుక్రవారం రాత్రి పెరంబూరులోని తన ఇంటికి సమీపంలో దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. గుర్తుతెలియని వ్యక్తులు బైకులపై వచ్చి ఆయనను హత్య చేశారు. ఆదివారం బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి చెన్నైకి వచ్చి ఆర్మ్‌స్ట్రాంగ్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఆర్మ్ స్ట్రాంగ్ కేసు హత్యను తమిళనాడు ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఆర్మ్ స్ట్రాంగ్ హత్యతో దళిత నేతలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ హత్య కేసును తమిళనాడు సర్కారు సీరియస్‌గా తీసుకుంది. ఘటనకు బాధ్యుడిగా చెన్నై సీపీ సందీప్ రాయ్ రాథోడ్‌ను బదిలీ చేసింది. పోలీస్ ట్రెయినింగ్ కాలేజీ డీజీపీగా ఆయనను నియమించింది.

## భారత్ అభివృద్ధి వేగాన్ని చూసి ప్రపంచం మొత్తం ఆశ్చర్యపోతోంది



రష్యా (రష్యా)లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన కొనసాగుతోంది. రెండో రోజైన ఇవాళ ఆయన మాస్కోలో భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. తాను ఒక్కడినే ఇక్కడికి రాలేదని.. 140 కోట్ల మంది ప్రేమను తీసుకొచ్చానని చెప్పారు. భారతదేశ మట్టి వాసనను మోసుకొచ్చినట్లు చెప్పారు. ఇటీవలే మూడోసారి ప్రధాన మంత్రిగా ప్రమాణం చేశానన్న మోదీ.. మూడు రెట్లు వేగంగా పనిచేయాలని అప్పుడే నిర్ణయించుకున్నట్లు చెప్పారు. భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలబెడతానని ఈ సందర్భంగా వాగ్దానం చేశారు. భారత్ ఘనత ప్రపంచం గుర్తించకతప్పని పరిస్థితి తెచ్చామని.మాస్కోలో భారతీయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ వివిధ రంగాల్లో భారత్ సాధించిన అభివృద్ధిని వారికి వివరించారు. 'ఏ దేశానికీ సాధ్యంకాని విధంగా చంద్రయాన్ ప్రయోగం చేపట్టి విజయం సాధించాం. చంద్రుని దక్షిణధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా గుర్తింపు పొందాం. దేశం మారుతోందని ప్రపంచమంతా గుర్తిస్తోంది. విదేశాల్లో ఉంటున్న భారతీయులు దేశాన్ని చూసి గర్విస్తున్నారు. డిజిటల్ పేమెంట్లలో సరికొత్త రికార్డులను సృష్టించాం. స్టార్టప్‌ల్లో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకున్నాం. 2014లో వందల్లో ఉన్న స్టార్టప్‌లు నేడు లక్షల్లోకి చేరాయి. భారత్ రికార్డు స్థాయిలో పేటెంట్లను సాధిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ఆరోగ్య బీమా వ్యవస్థ భారత్‌లో ఉంది.భారతదేశం మారుతోందని ప్రపంచమంతా గుర్తించింది. గత 10 ఏళ్లలో భారత్ సాధించిన అభివృద్ధి వేగాన్ని చూసి ప్రపంచం మొత్తం ఆశ్చర్యపోతోంది. జీ-20 సదస్సును విజయవంతంగా నిర్వహించడం. పదేళ్లలో 40 వేల కి.మీ. ఎయిర్‌పోర్ట్‌ల సంఖ్యను రెట్టింపు చేశాం. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశాం. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించాం. అభివృద్ధిలో 140 కోట్ల మంది ప్రజల భాగస్వామ్యం ఉంది. టీ20 వరల్డ్ కప్ గెలిచి దేశం సంబరాలు చేసుకుంది. భారత్ ఘనతను ప్రపంచం గుర్తించక తప్పని పరిస్థితికి తెచ్చాం. దేశంలోని ప్రతీ ఒక్కరిలో ఆత్మవిశ్వాసం నింపుతున్నాం. ఆత్మవిశ్వాసం భారత దేశానికి అతిపెద్ద ఆయుధం. మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే పతిష్ఠమైనది' 'అంటూ మోదీ చెప్పుకొచ్చారు.

## ఆయారాం.. గయారాం సంస్కృతికి శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్: కేటీఆర్

న్యూఢిల్లీ: పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (కేటీఆర్). ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత కఠినతరం చేస్తామన్న కాంగ్రెస్‌ను గాలికి వదిలేసి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నదని తెలిపారు. పార్టీ ఫిరాయింపులపై మాజీ మంత్రి హరీశ్ రావు, ఎంపీలు సురేశ్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్రతో కలిసి కేటీఆర్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఆయారాం.. గయారం సంస్కృతికి శ్రీకారం చుట్టింది ఆ పార్టీయేనన్నారు. 2014 కంటే ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలుమార్లు ఫిరాయింపులను ప్రోత్సహించిన చిహ్నం. బీజేపీ, కాంగ్రెస్‌లో రెండు ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నామని.'ఈ త్వరలో పార్లమెంటులో ప్రస్తావిస్తాం. రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారు. తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఏకంగా కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేయమంటే ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమే. సీఎం రేవంత్ స్వయంగా ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి కండువాలు కప్పుతున్నారు. రాజ్యాంగ రక్షణ చేస్తున్నామని ఒక పక్క కాంగ్రెస్ గొప్పలు చెపుతోంది. ఆయారాం, గయారం సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్ పార్టీయే. ఇప్పుడు అది పోచారం వరకు వచ్చింది.ఆటోమెటిక్‌గా అనర్హత వేటు వేసేలా పదో షెడ్యూల్‌కు సవరణలు ఇటీవల కాంగ్రెస్ న్యాయ పత్రంలో హామీ ఇచ్చి తెలంగాణలో ఫిరాయింపుల ప్రోత్సహిస్తోంది. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. డిసెంబర్ 9న రుణ మాఫీ చెప్పారు. ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేరలేదు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను మర్చిపోయి ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలను చేర్చుకుంది.గోవా, కర్ణాటకలో



కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుగోలు చేస్తున్నదన్న రాహుల్ గాంధీ.. ఇప్పుడు తెలంగాణాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను తమ పార్టీలోకి చేర్చుకుంటున్నారు. మణిపూర్‌లో ఎమ్మెల్యే పార్టీ ఫిరాయిస్తే.. ఆ ఎమ్మెల్యేని సుప్రీకోర్టు డిస్‌క్వాలిఫై చేసింది. ఎవరైనా ఎమ్మెల్యే, ఎంపీ పార్టీ ఫిరాయిస్తే వారికి డిస్ క్వాలిఫై అయ్యేలా చట్టం తీసుకురావాలని రాహుల్ చెప్పారు. పార్లమెంట్‌లో ఆయన రాజ్యాంగాన్ని చూపిస్తారు కానీ ఆ రాజ్యాంగాన్ని ఫాలో అవ్వరు.పార్టీ ఫిరాయింపులపై అవసరమైతే రాష్ట్రపతిని కలుస్తాం. లోక్‌సభ స్పీకర్‌ను కలుస్తాం. సుప్రీంకోర్టులో కేసు వేస్తాం. రాజ్యాంగ రక్షకుడిగా రాహుల్ గాంధీ ఆస్కార్ అవార్డు స్థాయిలో నటిస్తున్నారు. ఆచరణలో రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంది. ఒక్కో బీఆర్ఎస్ ఎంఎల్ఏను కొనడానికి ఎంత ఖర్చు పెడుతున్నారు' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## షర్మిలమ్మా జాగ్రత్తగా ఉండు.. నారాయణ సంచలన వ్యాఖ్యలు!

హైదరాబాద్,వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా మంగళగిరిలో ఘనంగా వేడుకలను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్ జీవించి ఉంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు.కమ్యూనిస్టులపై వైఎస్‌కు మంచి అభిప్రాయం ఉండేదని నారాయణ గుర్తు చేసుకున్నారు. దాన్ని ఆయన నిరూపించుకున్నారన్నారు. కొందరు నేతలు మనం బాగుంటే పలకరిస్తారని.. లేకపోతే పక్కకు పోతారన్నారు. కానీ, వైఎస్ అలాంటి వ్యక్తి కాదన్నారు. ఎవరైనా కలిస్తే.. పరిస్థితి ఏంటి? అని ఆరా తీసి.. సహాయం చేసేవారని గుర్తు చేసుకున్నారు.వైఎస్సార్ ఉండిఉంటే.. రాష్ట్ర విభజన జరిగి ఉండేది కాదని నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ తెలంగాణ ఏర్పడినా.. టీఆర్ఎస్ మాత్రం ఉండేది కాదన్నారు.రాజకీయాల్లో వైఎస్సార్ జెమ్ పర్సనాలిటీ అని నారాయణ తెలిపారు. రాజకీయాల్లో ఆయన ఒక విలక్షణ వ్యక్తి అని కొనియాడారు. ఆయనకు ఈ గుర్తింపు ఊరకే రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలోనూ వైఎస్సార్ ను చాలామంది ఇబ్బంది పెట్టారని సంచలన వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రి అయ్యాక కూడా వైఎస్సార్ కు ఇబ్బందులు తప్పలేదన్నారు. సొంత పార్టీ వ్యక్తుల నుంచే కాకుండా బయటి పార్టీల నుంచి కూడా వైఎస్సార్ ఇబ్బందులు ఎదుర్కొన్నారని నారాయణ గుర్తు చేశారు. అయినప్పటికీ ఆ కష్టాలన్నింటిని ఎదుర్కొని నిలబడ్డారు కాబట్టే వైఎస్సార్ రాజకీయాల్లో జెమ్ పర్సనాలిటీ అయ్యారని కొనియాడారు.రాజకీయ నాయకులు పూటకో పార్టీలో ఉంటున్నారని నారాయణ మండిపడ్డారు. కానీ, వైఎస్సార్ కు కాంగ్రెస్ పార్టీలోనే అనేక ఇబ్బందులు వచ్చినా అందులోనే ఉన్నారని గుర్తు చేశారు. అందుకే



రాజకీయాల్లో వైఎస్సార్ ఒక విలక్షణ వ్యక్తి అని తెలిపారు.ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలపైనా నారాయణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. షర్మిలమ్మకి ఇంకా అన్ని కష్టాలు రాలేదన్నారు. ఒకవేళ షర్మిలకు ఏమైనా కష్టాలు వస్తే.. అవి ఆమె సొంత పార్టీ నుండే వస్తాయని హాట్ కామెంట్స్ చేశారు. కాబట్టి 'షర్మిలమ్మా.. జాగ్రత్తగా ఉండు..' అంటూ నారాయణ ఆమెకు హితబోధ చేశారు.రాష్ట్రంలో, కేంద్రంలో ఉన్న డబుల్ ఇంజిన్ సర్కార్ పై మరింత పోరాటం చేయాలని నారాయణ పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లే నష్టం జరుగుతుందన్నారు. ప్రమాదకరమైన బీజేపీతో చంద్రబాబు అంటకాగుతున్నారని ధ్వజమెత్తారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో నారాయణ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.

## ప్రతీకారం తీర్చుకుంటాం..



కథువా (కతువా) ఉగ్రదాడి ఘటన (ఉగ్రదాడి)పై భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ దాడికి ప్రతీకారం తప్పక తీర్చుకుంటామని రక్షణ శాఖ కార్యదర్శి (రక్షణ కార్యదర్శి) గిరిధర్ అరామనె (గిరిధర్ అరమనే) వివరించారు. దాడి వెనుక ఉన్న దుష్ట శక్తులను విడిచిపెట్టేది లేదని సమాచారం. ఉగ్రదాడిలో అమరులైన సైనిక కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.'కథువా బద్నోటాలో ఆర్మీ కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడిలో ఐదుగురు జవాన్లను కోల్పోవడం అత్యంత బాధాకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. సైనికుల నిస్వార్థ సేవను దేశం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుంది. వారి త్యాగానికి ప్రతీకారం తీర్చుకుంటాం. దాడి వెనుక ఉన్న దుష్ట శక్తులను భారత్ మట్టుబెడుతుంది' అని పేర్కొన్నారు.జమ్ముకశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలో భారత సైనికులు జరిపిన ఎన్‌కౌంటర్లపై ఉగ్రవాదులు ప్రతీకార దాడికి పూనుకున్నారు. సోమవారం భారత ఆర్మీ కాన్వాయ్‌పై ఉగ్రవాదులు దాడి చేయడంతో ఐదుగురు జవాన్లు మృతి చెందగా, ఆరుగురు గాయపడ్డారు. కథువా ఏర్పాటు మాచేడి ప్రాంతంలో ఉగ్రవాదులు కొండపై నుంచి గ్రెనేడ్లు, ఇతర మరణాయుధాలతో ఈ దాడి చేశారు. వెంటనే తేరుకున్న సైనికులు ఎదురుకాల్పులు జరుపగా, ఉగ్రవాదులు పారిపోయారు. వారి కోసం గాలింపు జరుగుతోంది. మరోవైపు రాజౌరీ వద్ద మార్ఘుకోట్ సైనిక శిబిరంపై ఆదివారం తెల్లవారుజామున ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఒక జవాన్‌కు గాయాలయ్యాయి. దీంతో అప్రమత్తమైన ఆర్మీ ఎదురుకాల్పులకు దిగడంతో ఉగ్రవాదులు పరారైయ్యారు.

### కప్ బోర్డులో బంకర్లు

కుల్గాం జిల్లాలో శనివారం ఎన్‌కౌంటర్ సందర్భంగా ఉగ్రవాదులకు సంబంధించిన కొత్త విషయం బయటపడింది. చిన్నగామ్ ఫీసల్ అనే గ్రామంలో జనావాసాల మధ్య ఇంటి కప్‌బోర్డులో ఉగ్రవాదులు నిర్మించిన బంకర్ చూసి ఆర్మీ ఆశ్చర్యపోయారు. కప్‌బోర్డు ద్వారా లోపలికి దూరి వెళ్లే విధంగా ఈ బంకర్ పూర్తి కాంక్రీట్‌తో నిర్మించబడింది. కొన్నేండ్ల క్రితం ఉగ్రవాదులు సెప్టిక్ ట్యాంక్ కింద ఇలాగే బంకర్ ఏర్పాటు చేసుకోగా, దానిని సైనికులు కనిపెట్టి ధ్వంసం చేశారు. ఇప్పుడు ఉగ్రవాదులు కిచెన్లు, అల్మరాలు, డ్రాయింగ్ రూమ్‌ల వెనుక బంకర్లు ఏర్పాటు చేసుకుంటున్నట్టు ఆర్మీ గుర్తించింది.

## వైఎస్ షర్మిలకు మరో ఛాన్స్.. రంగంలోకి సీఎం రేవంత్ రెడ్డి



అమరావతి, నిప్పు లేనిదే పొగరాదు ఈ సామెత ప్రస్తుతం వైసీపీకి అతికినట్టు సరిపోతుంది. నిన్నటి ఎన్నికల్లో ఘోరంగా ఓటమి పాలైంది ఆ పార్టీ. ప్రస్తుతం పరిస్థితుల్లో మాజీ సీఎం జగన్ అసెంబ్లీకి రావడం కష్టమేనని అంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అధినేతకు అసెంబ్లీ కంటే పార్లమెంట్ బెటరని అంటోంది వైసీపీ. దీంతో కడప పార్లమెంట్‌కు ఉపఎన్నిక తప్పదనే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.ప్రస్తుతం కడప ఎంపీగా అవినాష్ ఉన్నారు. వైఎస్ వివేకానంద హత్య కేసులో ఆయన్ని రేపో మాపో సీబీఐ అరెస్ట్ చేయడం ఖాయమన్నది వైసీపీ నేతల మాట. అదే జరిగితే ఆయన ఎంపీ పదవికి రాజీనామా చేయడం ఖాయం. ఆ సీటు నుంచి వైసీపీ అధినేత జగన్ బరిలో దిగాలనే ఆలోచన చేస్తున్నట్లు పార్టీ ఓ ఫీలర్ బయటకు వచ్చింది.ఇందుకు కారణాలూ లేకపోలేదు. కేంద్రంతో సఖ్యతగా ఉంటే రేపటి రోజైనా ఏపీలో అధికారంలోకి రావచ్చని బలంగా నమ్ముతున్నారు జగన్. ఈ బాధ్యతను మిగతా నేతలకు అప్పగించే బదులు.. తాను దిగితే బాగుంటుందని అంచనా వేస్తున్నారట. ఈ క్రమంలోనే పార్టీ నుంచి ఆ సమాచారం బయటకు వచ్చింది. ఈ వార్త ఇంటా బయటా హంగామా చేస్తోంది.అసలు విషయానికొద్దాం.. సోమవారం (జూలై 8) వైఎస్ఆర్ బర్త్ డే జరిగింది. ఎప్పటి మాదిరిగానే వైసీపీ అధినేత జగన్ హంగామాకి వెళ్లకుండా పులివెందులలో వెళ్లారు. వైఎస్ షర్మిల తన తండ్రి బర్త్ డే వేడుకలకు ఏపీలోని మంగళగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ పెద్దలు రావాల్సి వుంది. అయితే చివరి నిమిషంలో ఆ బాధ్యతను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి పార్టీ హైకమాండ్ అప్పగించింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి.. కడప పార్లమెంటుకు ఉపఎన్నిక వస్తే కాంగ్రెస్ తరపున ప్రచార బాధ్యతలు తాను తీసుకుంటానని ఓపెన్‌గా చెప్పేశారు. ఊరూరా తిరిగి ప్రచారం చేసే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ జెండా మోయడానికి తాను సిద్ధమేనని ఓపెన్‌గా చెప్పేశారు. ఆ గడ్డపై నుంచే కాంగ్రెస్ పార్టీ పోరాటం మొదలుపెడుతుందన్నారు సీఎం.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓపెన్‌గా చెప్పడంతో కడప ఉపఎన్నిక ఖాయమనే చర్చ అప్పుడే ఏపీలోని రాజకీయ పార్టీల్లో మొదలైంది. కాంగ్రెస్ తరపు నుంచి వైఎస్ షర్మిల ఈసారీ బరిలోకి దిగడం ఖాయంగా కనిపిస్తోంది. ఏకంగా తన అన్నపైనే ఆమె బరిలోకి దిగబోతున్నారని అంటున్నారు. ఉప ఎన్నిక వస్తే జగన్ వర్సెస్ వైఎస్ షర్మిల అన్నరీతిలో పోటీ జరగడం ఖాయమని అనుకుంటున్నారు.

## విరాట్ క్లబ్‌పై పోలీస్ కేసు

బెంగళూరు,జూలై9: స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి కి చెందిన పబ్‌పై బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా దానిని నిర్వహిస్తుండటంతో ఈ చర్యలు తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని చిన్నస్వామి స్టేడియం సమీపంలో కోహ్లికి చెందిన వన్8 కమ్యూన్‌తో పాటు మరికొన్ని పబ్‌లు నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా వాటినుంచి పెద్దశబ్దంతో సంగీతం వినిపిస్తోందని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. అర్ధరాత్రి ఒంటిగంట వరకే వాటికి అనుమతి ఉన్నప్పటికీ, ఆ తర్వాత కూడా నిర్వాహకులు వాటిని తెరిచే ఉంచినట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు. 'దీనిపై మేం దర్యాప్తు చేస్తున్నాం. బాధ్యుల్ని గుర్తించి చర్యలు తీసుకుంటాం' అని వెల్లడించారు. ప్రస్తుతం వన్8 కమ్యూన్ మేనేజర్‌పై కేసు నమోదైంది.ఇతర మెట్రో సిటీలైన దిల్లీ, ముంబయి, పుణె, కోల్‌కతాలో కూడా వన్8 కమ్యూన్ బ్రాంచ్‌లు ఉన్నాయి. బెంగళూరు పబ్‌ను గతేడాది డిసెంబర్‌లో ప్రారంభించారు. కస్తూర్బా రోడ్డులో ఉన్న దీని నుంచి సమీపంలో ఉన్న కబ్బన్ పార్క్, చిన్నస్వామి స్టేడియంలను వీక్షించొచ్చట.

## దుర్గమ్మ సేవలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి,మంత్రి శ్రీధర్

ఎన్టీఆర్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే రెండో అతిపెద్ద దేవాలయమైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కొలువైయున్న కనకదుర్గమ్మ వారిని తెలంగాణ రాష్ట్ర మంత్రులు దర్శించుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడలో ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు లు మంగళవారం విచ్చేయగా దేవాదాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కమిషనర్ ఎస్ సత్యనారాయణ ఆలయ కార్యనిర్వహణ అధికారి కేఎస్ రామారావు లు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.

అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులకు ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. మంత్రులు బట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు లకు కమిషనర్ అమ్మవారి శేష వస్త్రం, చిత్రపటం ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయాలు వైదిక కమిటీ సభ్యుడు శంకర సాండిల్య ఇతర ఆలయ అధికారులు ఉన్నారు.

### తెలుగు ప్రజలందరూ చల్లగా ఉండాలి

దర్శనానంతరం భట్టి మీడియాతో మాట్లాడుతూ, ఎన్నో ఆశలు ఆకాంక్షలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వ పాలనలో సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నానని అన్నారు.



తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీపడి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సమగ్ర అభివృద్ధి చేయడానికి అమ్మవారు ఆశీర్వదించాలని ప్రార్థించనట్లు చెప్పారు. ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండే విధంగా అమ్మవారి దీవించాలని కోరానని వెల్లడించారు.. తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని కనుకదుర్గ అమ్మవారిని వేడుకున్నానని చెప్పారు.

## రేవంత్ తో ఐపిఎస్ అధికారి సుబ్బారాయుడు భేటి ..



హైదరాబాద్,తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ స్టేట్ కు డిప్యూటేషన్ వెళుతున్న ఐపిఎస్ అధికారి ఎల్ సుబ్బారాయుడు మంగళవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా తాను ఎపికి డిప్యూటేషన్ పై వెళుతున్నట్లు చెప్పారు.. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన అదేశాలు వచ్చాయని వివరించారు. ఈ సందర్భంగా సుబ్బారాయుడుకి రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు . ఆంధ్రప్రదేశ్ సర్వీస్ లో చక్కటి పనీతీరుతో అక్కడి ప్రజల మన్ననలు పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## సంపాదకీయం

బుధవారం 10-07-2024

# ముందడుగు...

రాష్ట్ర విభజన జరగక పదేళ్లయినా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య పెండింగ్‌లో పడ్డ సమస్యల పరిష్కారానికి రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ కావడం స్వాగతించదగిన పరిణామం. సమావేశానికి చంద్రబాబు చొరవ చూపి తెలంగాణ రేవంత్‌రెడ్డికి లేఖ రాయడం, వెంటనే రేవంత్‌రెడ్డి స్పందించడం ముఖ్యమంత్రి అభినందనీయం. శనివారం హైదరాబాద్‌లో ఇద్దరు సిఎంలు, ఇరు రాష్ట్రాల మంత్రులు, అధికారుల భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది. ఇరు రాష్ట్రాల మధ్య పేరుకుపోయిన విభజన సమస్యల పరిష్కారానికి తొలి సమావేశంలోనే ప్రాథమిక రోడ్ మ్యాప్ ఖరారైంది. మూడంచెల వ్యవస్థ ఏర్పాటుకు ఉభయులూ ముందుకొచ్చారు. తొలి దశలో అధికారుల కమిటీ చర్చించి సమస్యలకు పరిష్కారం చూపుతుంది. అక్కడ తేలని అంశాలు మంత్రుల కమిటీ ముందుకు వెళతాయి. అక్కడ కూడా కాకపోతే చివరిగా ముఖ్యమంత్రులు పరిష్కరిస్తారు. చర్చలు, పరిష్కారాలను సాగదీయకుండా నిర్ణీత కాల వ్యవధిని నిర్ణయించుకొని పూర్తి చేయడానికి ఇరు పక్షాలూ పరస్పర అంగీకారానికి రావడం హర్షణీయం. విభజన చట్టంలోని 9, 10 షెడ్యూళ్లలో సంస్థల ఆస్తుల పంపిణీ, చట్టంలో ఆస్తుల పంపిణీ, విద్యుత్ బకాయిలు, ఉద్యోగుల విభజన, రాష్ట్ర ఆర్థిక సంస్థ వంటి ప్రధాన చర్చకు మొదటి సమావేశంలో ప్రాధాన్యమిచ్చింది. మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాల కట్టడికి ఉమ్మడిగా పని చేయాలని నిర్ణయించారు. ఇద్దరు సిఎంల మధ్య మరోసారి భేటీ ఉంటుందని సంకేతాలిచ్చారు.రాష్ట్ర విభజనకు ముందు రెండు ప్రాంతాల మధ్య తలెత్తిన ఆవేశకావేశాలను విభజన అనంతరం కూడా కొందరు పనిగట్టుకొని ముందుకు సాగుతున్నారు. ఓటుకు నోటు, ఫోన్ ట్యాపింగ్, నదీ జలాలు, కరెంట్, విలీన మండలాలు...ఇలా తడవకో ముందుకు తెచ్చి రెండు వైపులా సెంటిమెంట్‌ను సజీవంగా ఉంచడానికి పడరాని పాట్లూ పడ్డారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ నాడే వెంటనే నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద ఉద్రిక్తతలు, రెండు రాష్ట్రాల పోలీసుల మోహరింపు పరాకాష్ట. ఆ సమయంలో ఆంధ్రా నుంచి తెలంగాణలోకి అంబులెన్స్‌లను అడ్డుకోవడం మరో దురాగతం. సెంటిమెంట్‌ను రేగ్గొట్టడంలో బిజెపి అన్ని విధాలుగా ముందుంది. రెండు రాష్ట్రాల మధ్య నదీ జలాల సమస్యను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం తనే తరచు వివాదాలకు కారణమైంది. విభజన సమస్యల పరిష్కారానికి ఇద్దరు సిఎంల మధ్య గడచిన పదేళ్లలో ప్రత్యేకంగా సమావేశం కాలేదు. కేవలం మర్యాదపూర్వక కలయికలు, లేదంటే ప్రారంభోత్సవాలకే! గతానికి భిన్నంగా ఇప్పుడు విభజన సమస్యల పరిష్కారానికి ఇరులా చొరవ చూపడం, ఆచరణాత్మకంగా అడుగు ముందుకేయడం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంతోషం కలిగిస్తుంది.ఎంతటి జటిల సమస్య పరిష్కారానికైనా చర్చలే ఏకైక మార్గం. రెండు తెలుగు రాష్ట్రాలూ కూర్చొని పరస్పరం సామరస్యపూర్వకంగా చర్చించుకుంటే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. కేంద్ర బిజెపి అధికారంలోకొచ్చాక సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించింది. రాష్ట్రాల హక్కులను కాలరాయడంతోపాటు అధికారాలను కేంద్రీకృతం కావించి పెత్తనం చెలాయించి రాజకీయంగా పబ్బం గడుపుతోంది. ఈ తరుణంలో కేంద్రానికి అవకాశం ఇవ్వకుండా రెండు తెలుగు రాష్ట్రాలు తమ సమస్యలను తామే పరిష్కరించుకోవాలి. ఇప్పటికే కృష్ణా, గోదావరి జలాలపై అధికారాలు కేంద్రం చేతికి చేరిన విపత్కర నిర్వహణ గమనంలో పెట్టుకోవాలి. విభజన హామీలు, హోదాపై కేంద్రం మాట తప్పింది. విభజన హామీలు, ఆర్థిక మద్దతు, బకాయిల చెల్లింపులు, హోదా కోసం రెండు రాష్ట్రాల కేంద్రంపై పోరాడాలి. ప్రత్యేక హోదా అంశానికి ప్రాధాన్యత లేదు ఢిల్లీ పర్యటన అనంతరం ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు తగ్గుముఖం పట్టారు. రాష్ట్ర ఖజానాకు ఇవ్వాల్సిన నిధులను, ఆర్థిక తోడ్పాటును కేంద్రం హోదాతో ముడిపెట్టడం అభ్యంతరకరం. విభజన హామీలు, ప్రత్యేక హోదా కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. కేంద్రం నుంచి వాటిని సాధించేందుకు తగిన కృషి చేయాలి.

# ఖరీదైన విద్యకు కళ్లెం వేయలేమా !



న్యూఢిల్లీ,జాతీయ విద్యావిధానాం భ్రష్టుపట్టిందనడానికి ఇటీవలి నీట్ పరీక్షల గందరగోళమే నిదర్శనం. యధేచ్ఛగా పేపర్ల లీకేజీ వ్యవహారం విద్యార్థుల మనో స్థయిర్యం దెబ్బతీసింది. ఇలా చేస్తే విదేశాల్లో కూడా మన పరువు పోతుంది. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పేపర్ల లీకేజీలఅఉ చాలానే జరిగాయి. వాటిని సమర్థించుకునే ప్రయత్నం మాత్రమే జరిగింది. నిజానికి ఇది దేశవ్యాప్త సమస్యగా మారింది. లీకేజీలను అరికట్టి అందుకు పాల్పడ్డ దగుల్బాజీలను కఠినంగా శిక్షించాలి. అలాగే ఇందుకోసం పార్లమెంటులో కఠిన చట్టాలు తీసుకుని రావాల్సి ఉంది. ఇకపోతే దేశంలో విద్య కరీదైనదిగా మారింది. విదేవీ విద్య కూడా ఖరదీయినదిగా మారింది. ఈ క్రమంలో విద్యారంగ సంస్కరణలు రావాలి. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. బేటీపడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా భారంగా మారుతోంది. దేశీయంగా కూడా చదువులు భారంగా మారాయి. విదేశాలకు వెళుతున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించు కోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో దేశీయంగా, విదేశాల్లో ..ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించేలా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పోరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. కొత్తగా ఏర్పడ్డ ఎన్‌డి కూటమినేతలు ఈ విషయంలో ఆలోచన చేయాలి. మోడీ నిర్ణయాలకు తలూపకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, అందుకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు. మరోవైపు భారత ఆర్థిక వ్యవస్థ కుదేలు కావడంతో పాటు, ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. బంగారం ధరలు అందకుండా పోగుతున్నాయి. వైద్య సేవల ధరలు భరించలేనంత విపరీతంగా పెరిగాయి. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకు భారంగా మారుతోంది. దీంతో సామాన్యులకు ఊరడింపు దక్కడం లేదు. దేశాన్ని 2025 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుస్తానని ప్రధాని మోడీ ప్రకటించారు.. కానీ దేశం ఇంకా మూడు ట్రిలియన్ డాలర్ల మార్కే దాటలేదు. పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు. ఎడాపెడా పన్నులు విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేశీ విద్య చదువుకోవాలనే విద్యార్థులకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాల నుకునే వారికి డాలర్ మారకం 83 రూపాయలకు పైనే కావడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజులు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాది మంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళుతుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది మంది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండగా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితితులు కానరావడం లేదు. ఇవన్నీ కూడా ఎన్‌డిఎ పక్షాలు చర్చించాలి. మోడీతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా కొర్రీలు పెట్టడంతో యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా.. దాని వడ్డీ తడిసి మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం మోయలేనంతగా పెరుగుతోంది. దీంతో సంపాదన అంతా చదువుకోసం తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించడానికే సరిపోతుంది. దీనికితోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతం గా పెంచేసింది. దీంతో అమెరికా తదితర దేశాలకు వెళ్లాలనుకున్న వారికి టిక్కెట్లు భారంగా మారాయి. కరోనా తరవాత టిక్కెట్ల రేట్లు అందుబాటులోకి రాకుండా పోయాయి. విదేశీ విద్య కావచ్చు, దేశీయంగా చదువుకునే విద్య కావచ్చు..సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు స్వశక్తిమీద బతికేలా చేయాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలను ఉదరాంగా ఇచ్చేలా చూడాలి. అప్పుడే మన యువత తమకాళ్లమీద తాము నిలబడగలుగుతారు. ఈ క్రమంలో విదేశీ చదువుకు వెళ్లే విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని పథకాలు రచించాలి. ఇక్కడ ఎలాగూ ఉద్యోగాలు, ఉపాధి దక్కడం లేదు..కనీసం విదేశాలకు వెళ్లే వారికి అయినా తోడ్పడితే అది దేశానికి మంచిది. దేశీయంగా ఉన్నత చదువులు చదివే వారికి, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లేవారి కోసం ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంకులు నామమాత్రపు గ్యారెంటీతో వడ్డీలు ఇవ్వాలి. అవికూడా నామమాత్రపు వడ్డీగా ఉండాలి. వడ్డీ లేకుండా ఇస్తే మరీ మంచిది. అందుకు కేద్రం వడ్డీ భరించే పథకాన్ని ప్రవేశ పెడితే మంచిది. బ్యాంకుల తీరు కూడా మారాల్సి ఉంది. ప్రజలకు ఉదారంగా రుణాలు ఇచ్చేలా చూడాలి.

# విభజన సమస్యలు పరిష్కారమయ్యేనా ?



హైదరాబాద్,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లయింది. అయితే ఇప్పటివరకు విభజన సమస్యలు పరిష్కారం కాలేదు. గత ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడమే దీనికి ప్రధాన కారణం.ఈ నేపథ్యంలో విభజన సమస్యల పరిష్కారం దిశగా కలిసి నడవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా ఇటీవల హైదరాబాద్‌లో ఇద్దరు ముఖ్యమంత్రులు సమావేశమయ్యారు. విభజన సమస్యలు అజెండాగా ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెండు కమిటీల ఏర్పాటుకు ఇద్దరూ అంగీకరించారు. ఇందులో ఒకటి అధికారుల కమిటీ కాగా మరోటి మంత్రుల కమిటీ. వాస్తవానికి విభజన సమస్యలు ఎప్పుడో పరిష్కారం కావలసింది.సమస్యల పరిష్కారంలో జాప్యం జరగడంతో రెండు తెలుగు రాష్ట్రాలు ఎంతగానో నష్టపోయాయి. ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షించుకోవాలి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమస్యల పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఇదొక శుభ పరిణామం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి అడుగులు వేశారు. ఎప్పుడో జరగాల్సిన ఈ పని తాజాగా జరిగింది. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. నగరంలో చిరుజల్లులు పడుతున్న వేళ, ఆద్యంతం సుహృద్భావ వాతావరణంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని తొమ్మిది అలాగే పదవ షెడ్యూళ్లలోని అంశాలపై ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రధానంగా చర్చించారు.విభజన సమస్యల పరిష్కారం దిశగా వేసిన అడుగులో భాగంగా రెండు కమిటీలను నియమించాలని ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయించింది. ఇందులో భాగంగా రెండు రాష్ట్రాల మంత్రులతో ఒక కమిటీ అలాగే ఉన్నతాధికారులతో మరో కమిటీ వేయడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించారు. ముందుగా ఉన్నతస్థాయి అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తారు. ఇందులో ఒక్కో రాష్ట్రం నుంచి చీఫ్ సెక్రటరీతో కలిసి ముగ్గురేసి అధికారులు ఉంటారు. తమ స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలపై ఈ కమిటీ దృష్టి పెడుతుంది. రెండు వారాల్లో ఈ కమిటీ సమావేశం కానున్నది. అధికారుల కమిటీ చాలా వరకు విభజన సమస్యలకు పరిష్కారం చూపిస్తుందని రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఆశిస్తున్నాయి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన పదేళ్ల దాటింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య అనేక విభజన సమస్యలున్నాయి. వీటిలో ప్రధానమైనది కృష్ణా నదీజలాల వివాదం. ఇది చాలాకాలంగా నడుస్తోంది. వివాదం తీవ్రతరమైనప్పుడల్లా కేంద్రం జోక్యం చేసుకుని ఓ కమిటీ వేస్తామని హామీ ఇచ్చి చేతులు దులుపుకునేది. దీంతో విభజన జరిగి పదేళ్లు దాటినా ఇప్పటికీ ఈ వివాదం పరిష్కారం కాలేదు. అసలు కృష్ణా నదీజలాల్లో తెలంగాణ వాటా ఎంత అనేది ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం లేదా సంబంధిత ట్రిబ్యునల్ తేల్చలేకపోయింది. ఇదొక్కటే కాదు భద్రాచలం విలీన గ్రామాల వివాదం మరొకటి. విభజన జరిగిన తొలి రోజుల్లోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం సమీపానగల ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్ లో విలీనం చేశారు. దీనిపై తెలంగాణ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వీటితో పాటు విభజన జరిగిన నాటికి ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆస్తుల పంపకం కూడా సరిగా జరగలేదు. దీనికి ప్రధాన కారణం రెండు రాష్ట్రాల్లో గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడమే.విభజన చట్టంలోని పదో షెడ్యూల్‌లో అనేక కీలక అంశాలున్నాయి. వీటిని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించుకోవాలని ఇద్దరు ముఖ్యమంత్రులు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. అలాగే విద్యుత్ బకాయిల అంశం కూడా సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. విద్యుత్ బకాయిల లెక్కలను ఉభయ రాష్ట్రాల అధికారులు ముఖ్యమంత్రుల ముందు ఉంచినట్లు రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి. అయితే విద్యుత్ బకాయిల అంశాన్ని మరో సమావేశంలో చర్చిద్దామని చంద్రబాబు నాయుడు చెప్పినట్లు తెలుస్తోంది. కాగా కీలకమైన కృష్ణా నదీ జలాల వివాదం కూడా ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. కృష్ణా నదీ జలాల వివాదంపై ఇప్పటికిప్పుడు నిర్ణయాలు తీసుకోవడం తొందరపాటు చర్య అవుతుందని ఇద్దరు ముఖ్యమంత్రులు భావించినట్లు తెలిసింది. కీలకమైన ఈ అంశంపై మరో సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుందామని ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు నిర్ణయించుకున్నట్లు హైదరాబాద్ రాజకీయ వర్గాల సమాచారం.

### దోస్తానా ఉన్నా ఫలితం సున్నా

విభజన తరువాత ఇటు తెలంగాణలో కల్వకుంట్ల చంద్రశేఖరరావు నాయకత్వంలో ప్రభుత్వ ఏర్పడింది. అదే సమయంలో అటు ఆంధ్రప్రదేశ్‌లో నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సర్కార్ ఏర్పడింది. అయితే విభజన జరిగిన తొలి రోజులు కావడంతో ఇద్దరు ముఖ్యమంత్రులకు సదరు సమస్యలపై దృష్టి పెట్టే సమయం లభించకపోవచ్చు. దీంతో విభజన సమస్యల పరిష్కారం దిశగా కసరత్తు చేసి ఉండకపోవచ్చు. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ కు అయితే అప్పటికి అసలు రాజధాని నగరమే లేదు. దీంతో నిపుణుల కమిటీ నివేదిక మేరకు కృష్ణా నదీ తీరాన ఉన్న అమరావతిని ఆంధ్రప్రదేశ రాజధానిగా ప్రకటించారు చంద్రబాబు నాయుడు. అంతేకాదు 2014లో ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా శాసనసభ సాక్షిగా రాజధానిగా అమరావతికి జై కొట్టారు.దీంతో అమరావతిలో భవనాల నిర్మాణంపై చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టవలసి వచ్చింది. 2018లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో గులాబీ పార్టీ మరోసారి విజయం సాధించింది. కేసీఆర్ రెండోసారి తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే 2019లో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పరాజయం పాలైంది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తొలిసారి అధికారంలోకి వచ్చింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి తొలిసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఇటు కేసీఆర్ అటు జగన్మోహన్ రెడ్డి మధ్య మంచి దోస్తానాయే ఉంది. కేసీఆర్ పట్ల జగన్మోహన్ రెడ్డి ఎంతో గౌరవభావంతో మెలిగేవారు. అలాగే జగన్మోహన్ రెడ్డి పట్ల కేసీఆర్ కూడా అభిమానం చూపించేవారు. అయితే కేసీఆర్ , జగన్మోహన్ రెడ్డి మధ్య ఉన్న దోస్తానా వారిద్దరి వ్యక్తిగత ప్రయోజనాలు కాపాడుకోవడానికే పరిమితం అయిందన్న విమర్శలున్నాయి. ఒకరి ఇంటికి మరొకరు వెళ్లడం, కుటుంబసభ్యులతో ఉల్లాసంగా మాట్లాడటం, బొకేలు ఇవ్వడం, పుచ్చుకోవడం అంటివాటికే ఈ స్నేహం పరిమితమైందని రాజకీయ పరిశీలకులు పేర్కొన్నారు.

# హైవేపై నిత్యకృత్యంగా ప్రమాదాలు

కర్నూలు, కర్నూలు హైవే మృత్యుమార్గమైంది. తరచూ హైవే ప్రమాదాలు జిల్లాలో మామూలయ్యాయి. ప్రమాదాలు జరిగినప్పుడు తప్ప మిగతా సమయాల్లో అధికారులు పట్టించుకోవడం లేదు. హైవేపై వేగం నియంత్రణ నిబంధనలు పాటించక పోవడమే దీనికి కారణం. దీంతో భద్రత లేమి స్పష్టంగా కనిపిస్తోంది. అంతులేని వేగంతో వాహనాలు దూసుకెళ్లి రోడ్డు పైన నెత్తురు చిందుతున్నాయి. రహదారి నిబంధనలేవీ అమలు కావడం లేదు. ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. తరచూ ఎక్కడో ఒక చోట ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయి. ఘటన జరిగినప్పుడు తప్ప మళ్లీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శ ఉంది. వెల్దుర్తి, డోన్, ప్యాపిలి ప్రాంతాల్లోని హైవేలో ఉన్న రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లుగా మారిపోయాయి. జిల్లాలో 85 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్-44 ఉంది. కర్నూలు నుంచి వెల్దుర్తి, డోన్, ప్యాపిలి మీదుగా పోదొడ్డి వరకు జిల్లా హైవే రహదారి ఉంది. ఈ ప్రాంతాల్లోని రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లయ్యాయి. డోన్ పరిధిలో ఆరు హైవే కూడళ్లు ప్రమాదాల నిలయాలయ్యాయి. హైవేపై అతివేగంగా వాహనాలు దూసుకొస్తున్నాయి. నిబంధనల ప్రకారం హైవేపై వాహనాల వేగం 80 కిలోమీటర్లు మించరాదు. అయితే ఈ నిబంధనను వాహనాల డ్రైవర్లు అసలు పాటించడం లేదన్న విమర్శలున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, వాహనాలు మితిమీరిన వేగంతో వస్తున్నాయి. హైవేపై వేగనియంత్రణ చేయాల్సిన ఎంవీఐ అధికారులు, హైవే అధికారులు మొద్దునిద్ర వీడటం లేదన్న విమర్శలున్నాయి. హైవేపై వాహనాల వేగాన్ని నియంత్రించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దీంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవలసివస్తోంది. హైవే అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. హైవేపై పాటించాల్సిన నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. హైవే మలుపుల వద్ద ప్రమాద సూచికబోర్డులు అసలు కనిపించడం లేదు. మలుపుల వద్ద వేగనియంత్రణ బోర్డులు అడ్రస్ లేవు. వీటికి తోడు హైవే జంక్షన్‌ల వద్ద స్పీడ్ బ్రేకర్లు కూడా లేకపోవడంతో.. వాహనాలు వేగంగా దూసుకొస్తున్నాయి. అదే విధంగా హైవే జంక్షన్‌ల వద్ద తప్పనిసరిగా లైటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. రాత్రిళ్లు హైవే జంక్షన్‌ల వద్ద లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.ప్రమాదాలు జరిగినప్పుడే హడావిడి చేసి ఆ తర్వాత వదిలేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# షరా మామూలే!

న్యూఢిల్లీ,వచ్చే అయిదేళ్ల కాలంలో పార్లమెంటు ఉభయ సభల్లో చర్చలు, వాగ్వాదాలు ఎలా ఉండబోతున్నాయో మొన్నటి సమావేశాలు చూచాయగా అద్దం పట్టాయి. పద్దెనిమిదవ లోక్ సభ సమావేశాలు, రాజ్యసభ సమావేశాలు వాడిగా, వేడిగా ప్రారంభం అయ్యాయి. పాలక, ప్రతిపక్షాలు తమ తమ ప్రసంగాలతో సభలను అట్టుడికించాయి కానీ, ఒక్కోసారి హద్దులు మీరడం కూడా జరిగింది. ఉభయ పక్షాల పనితీరుకు సంబంధించి వైవిధ్యాలు, వైరుధ్యాలు వ్యక్తం చేసుకోవడం జరిగింది. ఎన్నికలతో ముగిసిందనుకున్న ప్రచారాన్ని పాలక, ప్రతి పక్షాలు ఈ సమావేశాల్లో కూడా కొనసాగించడం విశేషం. ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగం మీదా, ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద చర్చలు చోటు చేసుకున్నాయి. ఉభయ పక్షాలు తమ విధానాలు, కార్యక్రమాల మీద కాకుండా ఎక్కువగా పరస్పర విమర్శలు, ఆరోపణలకు ప్రాధాన్యం ఇవ్వడం కూడా జరిగింది. నిజానికి ఇక్కడ జరిగినవి చర్చలు, గోష్ఠులు కావు. అపనమ్మకాలు, వైషమ్యాలే రాజ్యమేలాయి. ఇవి పార్లమెంటరీ విలువలకు పూర్తిగా భిన్నం. వీటినిబట్టి రానున్న కాలంలో పార్లమెంటు సమావేశాలు ఎలా ఉండబోతున్నాయో అర్థం చేసుకోవచ్చు.లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సంఖ్యాబలం 99కి పెరగడంతో ఆ పార్టీలో ఆత్మవిశ్వాసం ఇనుమడించింది. చాలా ఏళ్ల తర్వాత ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ తన మొట్టమొదటి ప్రసంగాన్ని చేసి, పార్టీ సభ్యుల్లో ఉత్తేజం కలిగించారు. పాలక పక్షం తీరుతెన్నుల మీద, వైఫల్యాల మీద తనదైన శైలిలో అస్త్రశస్త్రాలు సంధించారు. సహజంగానే కొంత అప్రస్తుత, అసందర్భ వ్యాఖ్యానాలు, వ్యాఖ్యలు చేయడం కూడా జరిగింది. హిందూ మతం గురించి, అందులోనూ శివుడి గురించి లేశమాత్రంగా కూడా విషయ పరిజ్ఞానం లేని రాహుల్ గాంధీ వీటి గురించి ప్రస్తావించడం కొద్దిగా విమర్శలకు కారణమైనప్పటికీ, మొత్తం మీద ఆయన ప్రతిపక్ష నాయకుడి పాత్రను బాగానే పోషించినట్టు కనిపించింది. పాలక పక్ష సభ్యులు కూడా ఆయన ప్రసంగాన్ని సావధానంగా వినడం విశేషం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా యథాశక్తి కాంగ్రెస్ మీదా, ప్రతిపక్ష నాయకుడి మీదా మాటల అస్త్రాలను ప్రయోగించడం జరిగింది. ప్రతిపక్షాలు లేవనెత్తిన కొన్ని సమస్యలకు ఆయన తన పరిభాషలో సమాధానం ఇచ్చారు.పాలక పక్ష సభ్యులు, కేంద్ర మంత్రులు రాహుల్ గాంధీ మీద వ్యక్తిగత విమర్శలు చేయడానికి వెనుకాడలేదు. అనేక సందర్భాల్లో ఆయన వ్యాఖ్యల మీద ఆక్షేపణలు వ్యక్తం చేయవలసి వచ్చింది. కాగా, మోదీ ప్రసంగాన్ని అడుగడుగునా అడ్డుకోవడం ద్వారా ప్రతిపక్షాలు కూడా సమావేశాల నాణ్యతను వీలైనంతగా తగ్గించాయి. మోదీ కూడా గత 16, 17 లోక్ సభ సమావేశాల్లో మాదిరిగానే ప్రతిపక్షాలను తీవ్ర పదజాలంతో అడ్డుకున్నారు. ప్రతిపక్షాల మీద, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మీద ఆయన విరుచుకుపడ్డ తీరు ఆయనలో వాగ్దాటి ఏమాత్రం తగ్గలేదనడానికి ఉదాహరణగా మారింది. ఆయన మణిపూర్ సమస్య గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించి, ఆ రాష్ట్రంలో పరిస్థితిని సాకల్యంగా వివరించడం జరిగింది. ఎప్పటి మాదిరిగానే మణిపూర్ వ్యవహారం మీద ప్రధాని సమాధానం ఇవ్వకుండా ప్రతిపక్షాలు అడ్డుకునే ప్రయత్నం చేశాయి.పార్లమెంటులో తప్పనిసరిగా ప్రజా సమస్యల మీద చర్చ జరగాల్సిన అవసరం ఉంది. విధానాలు, నిర్ణయాలు, కార్యక్రమాలు, పథకాల మీద వాగ్వాదాలు జరగడం కూడా సహజమైన, సాధారణమైన విషయమే. ఇందుకు పాలక పక్షంతో పాటు ప్రతిపక్షాలు కూడా పూర్తిగా సహకరించాల్సి ఉంటుంది. అదే సమయంలో పాలక, ప్రతిపక్షాల విషయంలో సభాపతి, సభాధ్యక్షుడు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉంటుంది. సమావేశాలను, చర్చలను నిర్వహించడంలో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ చైర్మన్ జగ్దీప్ ధన్కర్ నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి శాయశక్తులా కృషి చేశారు. పార్లమెంట్ సభల నిర్వహణలో తమకున్న అనుభవాన్ని వారు వీలైనంతగా ఉపయోగించుకున్నారు. సమావేశాల సందర్భంగా రాహుల్ గాంధీ చేసిన కొన్ని అవాంఛనీయ వ్యాఖ్యలను స్పీకర్ రికార్డుల నుంచి తొలగించడంపై ప్రతిపక్షాలు తీవ్ర నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రతిపక్షాలను ముందుగా సంప్రదించకుండా స్పీకర్ ఎమర్జెనీపై తీర్మానాన్ని చదవడం కూడా విమర్శలకు గురైంది. స్పీకర్ కేవలం పాలక పక్షానికి చెందిన వ్యక్తిగా మాత్రమే వ్యవహరిస్తున్నారని, ఆయన ప్రతిపక్షాలను కూడా పాలక పక్షంతో సమానంగా ఆదరించాల్సి ఉంటుందని కాంగ్రెస్ పార్టీతో సహా ప్రతిపక్షాలు వ్యాఖ్యానించాయి.

# మోదీ ముందు సామాన్యుడి సణుగుడు!

# అనర్హత వేటుపై కోర్టును ఆశ్రయించిన జంగా

ఎమ్మెల్సీ ఖాళీగా ఉందంటూ నోటిపై చేయరాదని ఆదేశం

అమరావతి,జులై8(ఆర్ఎన్ఎ): ఎమ్మెల్సీగా అనర్హత వేటు వేయడంపై జంగా కృష్ణమూర్తి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎమ్మెల్సీ స్థానం ఖాళీగా ఉన్నట్లు నోటిఫై చేయొద్దని ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. జంగా కృష్ణమూర్తి పిటిషన్‌పై విచారణను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇటీవల వైకాపా ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణను ఈ నెల 10కి వాయిదా వేసింది.

# వేళాంకిని మొక్కులకు వెళ్లిన గ్రామస్థులు

విజయవాడ, విజయవాడ రూరల్ పి. నైనవరం, నున్న నుంచి వేళంకిణికి 70 మంది గ్రామస్తులు పయనమయ్యారు. ఏపీలో కూటమి ప్రభుత్వం వస్తే వేళంకిణికి వస్తామని మొక్కుకున్నామని నైనవరం గ్రామస్తులు తెలిపారు. తమ కోరిక నెరవేరిందని, టీడీపీ నాయకుడు దేవేంద్ర ఆధ్వర్యంలో 70 మంది నైనవరం గ్రామస్తులు వేళంకిణికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా దేవేంద్ర మాట్లాడుతూ.. నారా చంద్రబాబు నాయుడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయాలని వేళంకిణి మాతకు మొక్కుకున్నామని, అలాగే యార్లగడ్డ వెంకట్రావు భారీ మెజారిటీతో విజయం సాధించాలని గ్రామస్తులు ముక్కురని చెప్పారు. తమ కోరిక నెరవేరిన క్రమంలో గ్రామస్తులు అందరం కలిసి ముందు కాశీ వెళ్ళామని, ఇప్పుడు 70 మందితో కలిసి వేళంకిణికి బయలుదేరి వెళుతున్నామని దేవేంద్ర తెలిపారు.

# రేవంత్ రెడ్డికి సవాల్!

హైదరాబాద్,రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు శనివారం హైదరాబాద్‌లో హై-ప్రొఫైల్‌తో, వారి మధ్య ఉన్న అనుబంధం మరోసారి బహిర్గతమైంది, ఎందుకంటే టీడీపీ మాజీ ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డిని రాజకీయంగా చంద్రబాబు నాయుడు ప్రోత్సహించారు.కాంగ్రెస్‌లో చేరడం నుండి ప్రతిపక్షంకుమైన టిపిసిసి అధ్యక్ష పదవిని పొందడం మరియు తరువాత తెలంగాణ ముఖ్యమంత్రి కావడం వరకు రేవంత్ ప్రయాణం చాలా మంది సీనియర్ కాంగ్రెస్ నాయకుల వాదనలను పట్టించుకోకుండా నాయుడు నుండి 'దాచిన' మద్దతు ఉందని చాలా మంది భావిస్తున్నారు.కాంగ్రెస్ సీనియర్ల విశ్వాసాన్ని చూరగొనేందుకు రేవంత్‌రెడ్డి తీవ్రంగా కష్టపడుతున్నా, ఇప్పటికీ ఆయనను -బయటి వ్యక్తిగా చూస్తున్నారుబీ పార్టీలోని చాలా మంది, ఈ సమావేశం అతనికి రాజకీయంగా మరిన్ని ఇబ్బందులకు దారితీసే అవకాశం ఉంది. అంతేకాదు, టీడీపీ ఎదుగుదల తెలంగాణలో కాంగ్రెస్ బలాన్ని దెబ్బతీస్తుందని వారం రోజుల క్రితం రేవంత్‌రెడ్డి స్వయంగా ఢిల్లీలో మీడియాతో అంగీకరించారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకూడదని టీడీపీ తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్‌కు బలం చేకూర్చేందుకు దోహదపడిందని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా, ఈ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేస్తే దాదాపు 10 శాతం ఓట్లు వస్తాయని, ఇది వివిధ పార్టీల సీట్లు గెలుచుకునే నంబర్ గేమ్‌ను ఆటోమేటిక్‌గా మారుస్తుందని ఆయన అన్నారు.ఒక రకంగా చెప్పాలంటే, దశాబ్దం తర్వాత మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా టీడీపీ బలంగా ఉండటం అడ్డుకోవచ్చునని అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ నుంచి తిరుగు ప్రయాణంలో చంద్రబాబు నాయుడుకు ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు, ఆయన నివాసం నుంచి టీడీపీ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా తీసుకెళ్లడంతో పాటు నగరమంతటా పసుపు కటౌట్లు ఏర్పాటు చేశారు. , సహజంగానే కాంగ్రెస్ వర్గాల్లో కలకలం రేపుతోంది.తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం వస్తుందని, అందుకు అనుగుణంగా పార్టీని పూర్తి స్థాయిలో పునర్వ్యవస్థీకరించాలని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. "మేం 20 ఏళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నాం. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పనిచేయాలా వద్దా? టీడీపీ పుట్టింది తెలంగాణ గడ్డలో , ఒక్కడే కొనసాగాలా వద్దా? అదివారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో పార్టీ కార్యకర్తలను ఆయన ప్రశ్నించారు.చాలా మంది నేతలు పార్టీని వీడినప్పటికీ తెలంగాణలో పార్టీ జెండాను పట్టుకున్న కార్యకర్తలు ఉన్నారని టీడీపీ చెబుతోంది. 'త్వరలో పార్టీ పునర్నిర్మాణం జరుగుతుంది. యువత మరియు విద్యావంతులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది మరియు ఈ ఫౌండేషన్ రాబోయే 30 సంవత్సరాలకు నాణ్యమైన నాయకత్వాన్ని ఉత్పత్తి చేస్తుంది, "అన్నారాయన.ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు భిన్నమైన రాజకీయ విధానాన్ని అవలంబిస్తామని నాయుడు ప్రకటించారు. తెలంగాణలో తెలుగుదేశం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. గతంలో కూడా చాలా సందర్భాల్లో తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు ఇలాంటి మాటలే చెప్పారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న రాజకీయ పరిమితుల కారణంగా ఆయన నిర్ణయం ముందుకు సాగలేదు.ఇప్పుడు తెలంగాణలో టీడీపీని శక్తిమంతంగా తీర్చిదిద్దడంలో చంద్రబాబు నిజంగా సీరియస్ గా ఉన్నారా అనేది పెద్ద ప్రశ్న. అలా అయితే, అది సహజంగానే కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డికి తప్పుడు సంకేతాలు పంపుతుంది.

# సాగుపై అధ్యయనం

ఖమ్మం :తెలంగాణలోని రైతు భరోసా పథకం నిజమైన రైతులకు అందజేయడం కోసం సాగుపై అధ్యయనం ప్రభుత్వం చేపట్టింది. సాగు వివరాలు పక్కాగా నమోదు చేయడం కోసం పైలట్ ప్రోగ్రాం కింద ఐదు జిల్లాలను ఎంపిక చేసింది. రాష్ట్రంలో ఖమ్మం, సంగారెడ్డి, కామారెడ్డి, కరీంనగర్, హనుమకొండ జిల్లాల్లో సాగు అధ్యయనం చేపట్టింది. ఖమ్మం జిల్లాల్లో రెండు మండలాల్లో సర్వే కార్యక్రమాన్ని అధికారులు బృందం పూర్తి చేసింది. ఖమ్మం, నేలకొండపల్లి మండలాల్లో 53 వేల సర్వే నంబర్లలో సుమారు లక్ష ఎకరాల భూమిని సర్వే చేశారు. ఇందుకు సంబంధించి యాప్‌లో వాటి వివరాలను అధికారులు నమోదు చేశారు.గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం పక్కదారి పట్టిందని, సాగుకు పనికిరాని భూములకు, కొండలు, గుట్టలకు సైతం ఈ పథకం వర్తించిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపణ. ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డుల ప్రకారం కొన్ని ప్రత్యేక సర్వే నెంబర్లలో వ్యవసాయ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా చేసిన సర్వే లో అక్రమాలు జరిగినట్లు బయటపడింది. రైతు బంధు స్థానంలో రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. సాగు భూముల వాస్తవిక పరిస్థితులను బట్టి రైతు భరోసా వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.తెలంగాణలో ఐదు జిల్లాల్లో పైల ట్ ప్రోగ్రామ్ కింద సర్వే చేసి సాగు వాస్తవిక వివరాలను సేకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. సాగులో ఎన్ని ఎకరాలు ఉన్నాయి? ఏయే పంటలను రైతులు సాగు చేస్తున్నారు? సాగులో లేని ఎకరాలు ఎన్ని ఉన్నాయి? గతంలో సాగు చేయకపోవడానికి కారణం ఏమిటి? అనే వివరాలను సేకరించి యాప్‌లో

న్యూఢిల్లీ,అనుకున్నట్టే నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చారు. ఎన్నికల హడావిడి సద్దుమణిగింది. బీజేపీ ప్రభుత్వం అధి కారంలోకి రావడం, స్థిరపడడం కూడా జరిగిపోయింది. ఇప్పటికైనా, ఈసారైనా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్యతరగతి కుటుంబాలు, సామాన్య ప్రజల గోడు విం టారా అన్న ప్రశ్న తలెత్తుతోంది. వీరి సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఒక్కొటొక్కటిగానైనా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. నిజానికి ఈ వర్గాల వారి కోరికలు చాలా చిన్నవి. ప్రభుత్వ ఖజానా మీద కోట్లాది రూపాయల భారం పడే అవకాశం లేదు. ఈ చిన్నపాటి కోరికలను తీర్చడం వల్ల, స్వల్ప స్థాయి సమస్యలను పరిష్కరించడం వల్ల సాధారణ ప్రజానీకానికి ఎంతో ఊరట కలుగుతుంది. ప్రభుత్వం ఈ సాదా సీదా వ్యవహారాలను పట్టించుకోవడానికి అవకాశం ఉ ండదు. అయితే, ఇవి సాధారణ ప్రజానీకాన్ని తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న విషయాలు.ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి పథకాన్ని, ప్రతి కార్యక్రమాన్ని ప్రభుత్వ వెబ్ సైట్లలో అప్‌డేట్ చేసి ఉంచా ల్సిన అవసరం ఉంది. ఈ పథకాలకు సంబంధించిన వివ రాలను మరింత సరళం చేయడంతో పాటు, వెబ్ సైట్లకు మరింత భద్రత కల్పించాల్సిన అవసరం కూడా ఉంది. ప్రభుత్వం తమ వెబ్ సైట్లను అప్ డేట్ చేసి చాలా కాల మైంది. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు వీటిల్లో పొందుపరచడం వల్ల సామాన్యు లకు వీటి ఫలాలు త్వరగా అందడానికి, తప్పకుండా అంద డానికి అవకాశం ఉంటుంది. పథకాలు, ఇతర సమాచా రాలను ఎప్పటికప్పుడు పొందుపరచడం అనేది ప్రభుత్వ కనీస బాధ్యత. ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించడం తో పాటు, వారి స్పందనను తెలుసుకోవడానికి కూడా వెబ్ సైట్లు అవకాశం కల్పిస్తాయి. జి-మెయిల్ ద్వారా లేదా ఫ్రీ సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా ప్రభుత్వం ప్రజలకు సందేశాలను పంపించడం మానుకోవాలి. ఇటువంటివి హ్యాక్ అయ్యే అవకాశం ఉంటుంది. పైగా ఇవి సామాన్యులకు అందు బాటులో ఉండకపోవచ్చు. ఇవి ప్రమాదకరం. అవినీతి కార్యకలాపాలకు దారితీస్తాయి.

### సరికొత్త సమాచారం

ఆదాయ పన్ను శాఖకు చెందిన పోర్టల్స్ ను మరింత ఆధునికం చేయాల్సిన అవసరం ఉంది. కంపెనీల్లో ఆదా య పన్ను వసూలు చేసుకున్న మరుక్షణం ఇక్కడ ఉద్యోగు లకు ఆ సమాచారం అందే విధంగా పోర్టల్‌ను తీర్చిది ద్దాలి. సామాన్యులు తమకు అవసరమైన సమాచారం కోసం గంటల కొద్దీ ప్రయత్నించాల్సి వస్తోంది. ఈ కార ణంగానే ఆదాయ పన్ను రిటర్నులను దాఖలు చేయడం బాగా ఆలస్యం అవుతోంది. చివరి క్షణంలో ఈ వివరాలన్నీ అప్ లోడ్ చేయలేక పెద్ద బ్యాంకులు సైతం అవస్థలు పడడం జరుగుతోంది. ఆదాయ పన్ను విభాగం తమ ఖాతాదార్ల వివరాలను ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయని పక్షంలో వారి మీద చర్యలు తీసుకోవడం మంచిది. దీనివల్ల సాధారణ ప్రజానీకానికి, మధ్యతరగతి వారికి చాలా సమయం కలిసి వస్తుంది. డివిడెండ్ల మీద డబుల్ టాక్సేషన్‌ను తొలగించడం వల్ల సాధారణ పన్ను చెల్లింపు దార్లకు ఎంతో ఊరట లభిస్తుంది.నగరాలు, పట్టణాల్లోనే కాదు, పంచాయతీల్లో కూడా ఆరోగ్య కేంద్రాలలో సౌకర్యాలను మెరుగు పరచడం మంచిది. ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తున్న విధంగానే ఆరోగ్య కేంద్రాలను కూడా ఎప్పటికప్పుడు తనిఖీ చేయడం మంచిది. సాధారణంగా ఈ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కనిపించరు. సౌకర్యాలు నామమాత్రంగా ఉంటాయి. సరైన చికిత్సలకు, రోగ నిర్ధారణలకు అవకాశం ఉండదు. ఇక్కడి సిబ్బందితో పనిచేయిస్తే సరిపోతుంది. వారి దాష్టీకం, వ్యవహార శైలి కారణంగా సాధారణ ప్రజానీకం ఈ ఆరోగ్య కేంద్రాలకు రావడానికి వెనుకాడుతుంటారు. ప్రభుత్వాలు వీటి మీద భారీగా ఖర్చుపెట్టినా ప్రయోజనం ఉండడం లేదు. ఇవి ప్రజలకు ఏమాత్రం ఉ పయోగపడడం లేదు.

### ప్రయాణాల్లో ఇబ్బందులు

తక్కువ దూరపు రైలు ప్రయాణాలకు సంబంధించిన నెట్ వర్కును పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉంది. అదే విధంగా తక్కువ దూరపు విమాన



ప్రయాణాలను కూడా క్రమబద్ధం చేయడం మంచిది. ఇది పర్యావరణానికి మం చిది. ఆర్థిక వ్యవస్థకు కూడా ఉపయోగపడుతుంది. విమా నాశ్రయాల్లో విమానాలు ఎక్కడానికి, దిగడానికి నిర్దేశి స్తున్న సమయాన్ని ఎంత తగ్గిస్తే అంత మంచిది. విమానం ఎక్కడానికి ముందు రెండు గంటలు, దిగిన తర్వాత రెండు గంటలు విమానా శ్రయాల్లోనే గడపాల్సి వస్తోంది. రెండు గంటల ప్రయాణానికి ఏడెనిమిది గంటల సమయం వృథా అవుతోంది. దీనివల్ల విమానాలను ఎక్కడం వల్ల ఉపయో గం లేకుండా పోతోంది. విమానాశ్రయాల్లో విమానం ఎక్క డానికి ముందు అనేక దశలు దాటడమనేది వృద్ధులకు, అనారోగ్యంతో ఉన్నవారికి ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది.ఇక విమానాల్లో తక్కువ ధరకు, సాధారణ ఆహారం లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలి. ఇప్పుడు విమాన ప్రయాణాలు సాధారణ ప్రజలకు కూడా అవసరంగా మారుతున్నందువల్ల, విమానాశ్రయాలను సంపన్నులకు మాత్రమే పరిమితం చేయడం మంచిది కాదు. రబ్బరు చెప్పుల వారు, ప్లాస్టిక్ చెప్పుల వారు కూడా విమాన ప్రయా ణాలు చేయడానికి ప్రభుత్వాలు ఏర్పాట్లు చేస్తున్న సమ యంలో వారికి తగ్గ ఆహార సౌకర్యాలను కూడా కల్పిం చడం ప్రభుత్వ కనీస బాధ్యత. సందర్భానుసారంగా విమాన చార్జీలను పెంచే పద్ధతికి కూడా స్వస్తి చెప్పాల్సిన అవసరం ఉంది. ధరలను స్థిరీకరించడం ఎయిర్ లైన్సుకూ మంచిది. ప్రయాణికులకూ మంచిది. ఎప్పటికప్పుడు చార్జీ లను మార్చేయడం వల్ల ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడడం జరుగుతోంది.

### ఆరోగ్యం మీద శ్రద్ధ

ఆస్పత్రుల నిర్మాణం సమంజసమైన విషయమే కానీ, నివారణ చర్యల మీద శ్రద్ధ పెట్టడం అంతకన్నా మంచిది. ఔషధ పరిశ్రమలకు ఇది నచ్చకపోవచ్చు. ఆస్పత్రుల నిర్మాణం అనేది రోగ పరిశ్రమ కాగా, నివారణ చర్యలు తీసుకోవడమన్నది ఆరోగ్య పరిశ్రమ. ఆరోగ్య పరిశ్రమ మీద ఇకనైనా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. నివారణ ఔషధాల మీదా, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల ఉత్పత్తి మీదా శ్రద్ధ పెట్టే పక్షంలో ఆస్పత్రుల నిర్మాణ అవసరం తగ్గుతుంది. రైతులకు ఉపయోగపడాలన్న ఉద్దేశంతో, రైతుల ఆదాయాలను పెంచాలన్న అభిప్రాయంతో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమను ఇతోధికంగా ప్రోత్సహించడం జరుగుతోంది. దేశంలో ఆరోగ్య సంరక్షణ ఉద్యమం ఊపందుకోవాల్సిన అవసరం ఉంది. అయితే, ఫుడ్ ప్రాసె సింగ్ వల్ల ఆరోగ్య సంరక్షణ సాధ్యమవు తుందా అన్న విషయాన్ని పరిశీలించాలి. గృహ పదార్థాలు ముఖ్యమా, దుకాణ పదార్థాలు ముఖ్యమా అన్నది ఆలోచించాలి.రోడ్ల పక్కన నడవడానికి అవకాశం లేకుండా పోతోంది. ఫుట్‌పాత్‌ల అభివృద్ధికి తిలోదకాలు ఇవ్వడం జరుగుతోంది. రోడ్ల పక్కన నడక మార్గాన్ని ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు తగ్గడంతో పాటు, తక్కువ దూరం నడిచి వెళ్లడానికి అవకాశం కల్పించినట్టవుతుంది. ప్రజలకు కనీసం కిలోమీటర్ దూరంలో ఉన్న తమ కార్యాలయా లకు, మార్కెట్లకు నడిచి వెళ్లే అవకాశం ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గే అవకాశం ఉంది. ఇక మోదీ తమ మూడవ పర్యాయపు హయాంలోనైనా, అధి కార వికేంద్రీకరణకు సిద్ధ పడాలి. అధికారాన్నంతా ఢిల్లీలో కేంద్రీకృతం చేయకుండా, రాష్ట్రాల స్థాయికి కూడా తీసుకు రావాల్సిన అవసరం ఉంది.

# సంపన్నులలోనూ పౌష్టికాహార లోపం




న్యూఢిల్లీ,భారతదేశంతో పాటు అనేక ప్రపంచ దేశాల్లో బాలల ఆరోగ్యంపై పౌష్టికాహార లోపాలు చూపిస్తున్న ప్రభావాలు తీవ్రంగా ఆందోళన కలిగిస్తున్నట్టు ఇటీవల యూనిసెఫ్ వెల్లడించింది. యూనిసెఫ్ ఇటీవల విడుదల చేసిన బాలల పౌష్టికాహార నివేదిక ప్రకారం, సుమారు 18.10 కోట్ల మంది అయిదేళ్ల లోపు పిల్లలు ఆహార దారిద్ర్యంతో బాధపడుతున్నారని తెలిసింది. ఇందులో 65 శాతం మంది బాలలు భారత్, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ దేశాలకు చెందిన వారేనని కూడా అది పేర్కొంది. ఆ తర్వాతి స్థానంలో ఆఫ్రికా దేశాలున్నాయని కూడా అది తెలియజేసింది. అభివృద్ధి చెందని దేశాలు, వర్ధమాన దేశాల్లో జరిపిన అధ్యయనాల ప్రకారం, ప్రతి ముగ్గురు బాలలలో ఇద్దరు ఆహార దారిద్ర్యంతో బాధపడుతున్నవారే. కాగా, ప్రతి నలుగురిలో ఒకరు అత్యంత తీవ్ర స్థాయి ఆహార దారిద్ర్యంతో బాధ పడడం కూడా జరుగుతోంది. భారతదేశం విషయానికి వస్తే సుమారు 40 శాతం బాలలు తీవ్రస్థాయి పౌష్టికాహార కొరతతో బాధపడుతున్నారని ఈ నివేదిక తెలియజేసింది.పౌష్టికాహార లోపాలకు, కొరతలకు ప్రధాన కారణం కుటుంబాలలో నెలకొన్న పేదరికమేనని ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. అయితే, తక్కువగా భుజించడమన్నది మాత్రమే పౌష్టికాహార లోపానికి కారణమని భావించనవసరం లేదు. చాలీ చాలకుండా భోజనం చేయడం, వేళా పాళా లేకుండా ఆహారం తీసుకోవడం, ఆహారం తీసుకోవడానికి అనుకూలమైన పరిస్థితులు లేకపోవడం కూడా పౌష్టికాహార లోపానికి కారణమవుతాయని యూనిసెఫ్ నివేదిక పేర్కొంది. అయిదేళ్ల లోపు పిల్లలకు సరైన పౌష్టికాహారం అందుబాటులో లేకపోవడం, రసాయనాలు, విషతుల్యమైన పదా ర్థాలతో తయారు చేసిన ఆహారాన్ని భుజించడం కూడా పౌష్టికాహార లోపాలకు దారితీస్తున్నట్టు ఈ నివేదిక సోదాహరణంగా తెలియజేసింది. మరొక ముఖ్యమైన విశేషమేమిటంటే, కుటుంబ ఆదాయాన్ని బట్టి పిల్లల పౌష్టికాహార స్థాయిని నిర్ణయించలేమని అది తెలిపింది. తీవ్రస్థాయి ఆహార దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న పిల్లల్లో సగం మంది సంపన్న కుటుంబాలకు చెందినవారేనని అది దిగ్భ్రాంతికర విషయాలను వెల్లడించింది. పౌష్టికాహార కొరతల వల్ల అనారోగ్యాల పాలవు తున్న పిల్లల్లో 46 శాతం మంది పేద కుటుంబాలకు చెందినవారు కాగా, 54 శాతం మంది పిల్లలు దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న కుటుంబాలకు చెందినవాళ్లేనని ఈ నివేదిక వివరించింది.అనేక దేశాలలో పౌష్టికాహార లోపాలు, కొరతలపై జరిపిన అధ్యయనాల్లో తేలిందేమిటంటే, పిల్లలకు సరైన పౌష్టికాహారాన్ని అందించడంలో లోపాలున్నాయి. సరైన సమయంలో సరైన ఆహారాన్ని అందించకపోవడం వల్ల పౌష్టికాహార లోపాలు పెరుగుతున్నాయి. పైగా, చౌకబారు, అనారోగ్యకర ఆహార పదార్థాలను పిల్లలకు అందించడం జరుగుతోంది. కుటుంబ కలహాలు, వాతావరణ మార్పులు, ఆర్థిక అసమానతలు కూడా ఇందుకు వీలైనంతగా దోహదం చేస్తున్నాయి. ఇక ఆహార పదార్థాలు ధరలు పెరగడం కూడా పౌష్టికాహార లోపానికి కారణం అవుతోందని యూనిసెఫ్ అధ్యయనంలో తేలింది. పాలు, భోజనం మాత్రం తీసుకునే పిల్లల్లో పౌష్టికాహార లోపం ఎక్కువగా ఉంటోంది. తల్లి పాలతో పాటు, పాల ఉత్పత్తులు, గుడ్లు, మాంసం, చేపలు, కాయధాన్యాలు, పప్పు ధాన్యాలు, పండ్లు, కూరగాయలు వగైరాలన్నీ ఉన్న ఆహార పదార్థాలను రోజుకు రెండు మూడుసార్లు తీసుకోవడం అన్నది అనివార్యం అవుతోంది.పౌష్టికాహార లోపాల కారణంగా ఉత్పన్నమయ్యే సమస్యలను విశదంగా, వివరంగా ప్రస్తావించడంతో పాటు యూనిసెఫ్ ఈ లోపాలను సవరించుకోవడానికి కొన్ని మార్గదర్శక సూత్రాలను కూడా తెలియజేసింది. ప్రపంచంలోని అనేక కుటుంబాలు ఈ మార్గదర్శక సూత్రాలను తప్పని సరిగా పాటించడం అవసరం. కాగా, భారతదేశానికి ఈ విషయంలో రెండు రకాల సవాళ్లు ఎదుర వుతున్నాయి. పేద కుటుంబాలకు, పేదపిల్లలకు పౌష్టికాహారం అందాలన్న పక్షంలో ప్రభుత్వం ముందుగా పేదరిక నిర్మూలన మీద పోరాటాలు జరపాలి. మౌలికమైన ఆహారం లభించినంత మాత్రాన పౌష్టికాహారాన్ని అందించినట్టుగా భావించకూడదు. తల్లులు, మహిళలు, శిశు వులు, పిల్లల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పౌష్టికాహార పథకాల్లో పౌష్టిక విలువలు ఆశించిన స్థాయిలో ఉండడం లేదు. పౌష్టికాహారం అవసరమైన వారందరికీ ఇది అందడం లేదు. ఇక పిల్లలకు పౌష్టికాహారం అందించే విషయంలో ప్రభుత్వం దేశంలోని కుటుంబాలన్నిటికీ పూర్తి స్థాయి అవగాహన కలిగించాల్సిన అవసరం ఉంది. అనేక కుటుంబాల్లో పౌష్టికాహార లోపం, పౌష్టికాహార కొరత ఏర్పడడానికి కారణం వనరుల కొరత కాదని, అవగాహన లోపమే కారణమని గుర్తించాలి.

## మందలించినందుకు టీచర్‌ను పొడిచి చంపిన విద్యార్థి

గౌహతి, మార్కులు తక్కువ విద్యార్థిని ఉపాధ్యాయుడు మందలించడంతో అతడిని బాలుడు పొడిచి చంపిన సంఘటన అస్సాంలోని శివసాగర్ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. 11వ తరగతి విద్యార్థి రసాయన శాస్త్రంలో తక్కువ మార్కులు రావడంతో రాజేశ్ బారువా విజయవాడ(55) అనే ఉ పాధ్యాయుడు బాలుడిని మందలించాడు. తలిదండ్రులను తీసుకరమ్మని ఇంటికి పంపాడు. విద్యార్థి కత్తితో పాఠశాలకు హాజరయ్యాడు.

# వికసిత్ భారత్‌కు ప్రజల ఓటు

రాజమహేంద్రవరం, వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రజలు ఓటు వేశారని భాజపా ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన భాజపా రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్డీయే కూటమి విధానాలకు అనుకూలంగా ప్రజలు ఓటు వేశారన్నారు. ఐదో ఆర్థికశక్తిగా భారత్ ఎదగడం వల్లే అభివృద్ధి సాధ్యమైందని చెప్పారు. దేశాభివృద్ధి కోసమే ప్రధాని నరేంద్ర మోదీ ఎల్లప్పుడూ ఆలోచిస్తారని కేంద్ర మంత్రి మురుగన్ అన్నారు. మూడోసారి బాధ్యతలు చేపట్టాక పేదలకు 3 కోట్ల ఇళ్ల పథకంపై ప్రధాని మోదీ మొదటి సంతకం చేశారని చెప్పారు. రైతుల ఖాతాలకు రూ.20 వేల కోట్లను జమచేస్తూ రెండో సంతకం చేశారని గుర్తు చేశారు. పదేళ్ల ఎన్డీయే పాలనలో దేశం అద్భుత ప్రగతి సాధించిందని తెలిపారు. వైసీపీ పాలన ఏపీలో ఎమర్జెన్సీని తలపించిందని పురందేశ్వరి వ్యాఖ్యలు చేశారు. జగన్ పాలనలో హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయన్నారు. జగన్ ఎంత నొక్కేసారో ప్రజలు గమనించి ఎన్నికల్లో ఓడించారని తెలిపారు. బాధ్యతతో మెలుగుతూ ఏపీ అభివృద్ధికి సహకరిద్దామని ఎంపీ పురందేశ్వరి వెల్లడించారు. ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ప్రపంచంలో ఐదవ ఆర్థిక శక్తిగా భారతదేశం ఎదిగిందన్నారు. 2019లో బీజేపీకి 23 కోట్ల ఓట్లు వచ్చాయని.. 2024 ఎన్నికల్లో 24 కోట్ల ఓట్లు వచ్చాయని తెలిపారు. బీజేపీకి గత ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో ఓట్ల సంఖ్య పెరిగిందన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారం వల్ల ఎంపీ సీట్ల సంఖ్య కొంచెం తగ్గిందన్నారు. కాంగ్రెస్ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిందన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తుందని స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమి ఏపీకి సుపరిపాలన అందిస్తుందని ప్రజలు అధికారం ఇచ్చారని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు.రాజమండ్రిలో నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, కేంద్ర మంత్రులు మురుగన్, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రి సత్య కుమార్, ఎంపీలు సీఎం రమేష్, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కామినేని శ్రీనివాస్, ఆదినారాయణ రెడ్డి, విష్ణుకుమార్ రాజు, సుజనాచౌదరి, ఈశ్వరరావు, పార్థసారథి హాజరయ్యారు. కార్యక్రమంలో సోము వీర్రాజు తదితర కూడా పాల్గొన్నారు.

# నదుల అనుసంధానానికి ఆద్యుడు చంద్రబాబు

విజయవాడ,దీక్ష, దక్షతకు, సీఎం చంద్రబాబు ముందుచూపుకు పట్టిసీమ నిదర్శనం అని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. నదుల అనుసంధానం ద్వారా కరవు నిర్మూలించవచ్చని కెయల్ రావు చెప్పారని, దానిని అమలు చేసి రైతులకు నీరు ఇచ్చిన నేత చంద్రబాబు అని కొనియాడారు. గోదావరి నుంచి మూడు వందల టీఎంసీల నీరు సముద్రంలోకి వదులుతున్నారని, వృధా అవుతున్న నీరుని కృష్ణాడెల్టాకు మళ్లించారని చెప్పారు. నీటిని సద్వినియోగం చేసుకుంటే మనకు అవసరాలు తీరుతాయని అన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు సోమవారం గోదావరి, కృష్ణా నదుల పవిత్ర సంగమం వద్ద పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని , మాజీ మంత్రి దేవినేని ఉమ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ.. శ్రీశైలం నీరు రాయలసీమకు ఇచ్చి కరవును పారదోలాలని సీఎం చంద్రబాబు భావించారని, పోలవరం పూర్తికి ఆలస్యం అవుతుందనే పట్టిసీమ నిర్మాణం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మొత్తం 24 పంపులను విడతలవారీగా రన్ చేసి ఎనిమిది వేల క్యూసెక్కుల నీరు డెల్టాకు అందిస్తున్నామని చెప్పారు. గోదావరి నీరు వృధా కాకుండా కృష్ణా నదిలో కలపడం గొప్ప విషయమన్నారు. చంద్రబాబు ముందుచూపు తో పది లక్షల ఎకరాలకు సాగు నీరు, ముప్పై లక్షల మందికి తాగు నీరు ఇచ్చారని తెలిపారు. పట్టిసీమ కాదు ఒట్టిసీమ అన్న జగన్ రాజకీయాలకు అనర్హుడని, కనీసం అవగాహన లేకుండా ప్రాజెక్టులను పూర్తిగా నాశనం చేశారని మండిపడ్డారు. టీడీపీ హయాంలో 50 వేల కోట్ల ఆదాయం రైతులకు పట్టిసీమ ద్వారా వచ్చిందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అసలు రాజకీయాలకు జగన్ అనర్హుడని, రైతులు, ప్రజల ప్రయోజనాలు పట్టించుకోలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. పట్టిసీమ లేకపోతే అసలు కృష్ణా డెల్టా పరిస్థితి ఏమిటో అందరూ ఆలోచన చేయాలన్నారు. పులిచింతల నిండాలంటే శ్రీశైలం, సాగర్ నిండితేనే వచ్చే పరిస్థితి అని అన్నారు. ప్రతి యేడాది 35 టీఎంసీల నీటిని నిల్వ పెట్టుకుని రైతులు పంటలు పండిస్తారని, గత ఐదెళ్లల్లో జగన్ పాలనలో పులిచింతలను కూడా ఎండ పెట్టారని మంత్రి దుయ్యబట్టారు. కనీసం అర టీఎంసీ నీరు కూడా లేకుండా జగన్ చేయడం సిగ్గు చేటన్నారు. ప్రజలను భక్షించే విధంగా జగన్ పాలన సాగిందని, పోలవరం పూర్తి అయ్యే వరకు పట్టిసీమ డెల్టాని కాపాడుతుం దన్నారు. మూడు రోజుల్లో 12 అడుగుల నీటి మట్టం చేరుతుందని, ఆ తరువాత సాగు, తాగు నీటిని కిందకి విడుదల చేస్తామని నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ.. నదుల అనుసంధానం సృష్టి కర్త సీఎం చంద్రబాబు అని, 2014 లోనే ముందు చూపుతో పట్టిసీమ నిర్మాణం చేశారని అన్నారు. కృష్ణా డెల్టాను కాపాడి రైతుల ఇంట్లో పండుగ తెచ్చారని, జగన్ వచ్చాక పట్టిసీమను పడుకోపెట్టి రైతుల నోట్లో మట్టి కొట్టారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ ఐదేళ్లల్లో రైతులు ఇబ్బందులు పడ్డారని, దేవినేని ఉమ అప్పట్లో ఎంతో కష్టపడి ఈ ప్రాజెక్టును పూర్తి చేయించారన్నారు. పవిత్ర సంగమం వద్ద గతంలో లాగా హారతులు కార్యక్రమం చేపట్టాలని, పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలన్నారు. పట్టిసీమతో కృష్ణా డెల్టా సస్యశ్యామలం అవుతుందని, చంద్రబాబు ముందు చూపుకు అన్నదాతల్లో ఆనందం వెల్లి వెరిస్తోందని ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని అన్నారు.

# కదలికొచ్చేనా?

అనంతపురం : ఉమ్మడి అనంతపురం జిల్లాకు సాగు, తాగు నీటిని అందించే కీలక ప్రాజెక్టు హంద్రీనీవా విస్తరణ పనులు ఎక్కడివక్కడే అన్న చందంగా మారా యి. ప్రధాన కాలువ వెడల్పు పనుల్లోనూ కదలిక లేదు. కేవలం 1,800 క్యూసె క్కుల వరకే నీటిని తీసుకునేందుకు పరిమితమైంది. ఈ ప్రాజెక్టు ఆధారంగా ఉ మ్మడి అనంతపురం అనేక ప్రాంతాలకు నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఆ పనుల్లో కదలిక లేదు. ఇవి పూర్తయితే అనంతపురం జిల్లాకు 40 టిఎంసిల నీళ్లు వచ్చేవి.

### ఆగిన కమ్యూనిటీ లిఫ్ట్ అండ్ డ్రిప్ ఇరిగేషన్

ఉరవకొండ నియోజకవర్గంలో 50 వేల ఎకరాల సాగు నీటికి అందించే లక్ష్యంతో కమ్యూనిటీ లిఫ్టు అండ్ డ్రిప్ ఇరిగేషన్ విధానంలో రూ.890 కోట్లతో ప్రాజెక్టును నిర్మించారు. ఇటువంటి విధానం కర్ణాటకలోని రామతాల్ ప్రాంతంలో ఇప్పటికే ఉంది. అది దేశంలోనే మొట్టమొదటిది. మన రాష్ట్రంలోనిది రెండోవది. మెగా సంస్థకు ఈ పనులను అప్పగించారు. గడిచిన ఐదేళ్లలో టెండర్ల పునః:సమీక్ష పేరుతో పనులు ముందుకు కదలలేదు.

# అమల్లోకి వచ్చిన ఉచిత ఇసుక విధానం



అమరావతి,ఏపీలో ఉచిత ఇసుక పాలసీ అందుబాటులోకి వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం జీవో వచ్చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉచిత ఇసుక జీవోను సోమవారం మధ్యాహ్నం విడుదల చేసింది. పాత ఇసుక విధానం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2024 ఇసుక విధానం రూప కల్పన వరకూ సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. కాగా.. సోమవారం నుంచి ఉచిత ఇసుక పాలసీ అమలులోకి వస్తుండటంతో ఉదయం నుంచే స్టాక్ పాయింట్స్ వద్ద వహనాలు బారులు తీరాయి. అయితే ఉదయం ఇసుక పాలసీపై ప్రభుత్వం నుంచి జీవో ఇంకా విడుదల కాకపోవడంతో అధికారులు ఎదురు చూపులు చూశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు.. సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే జీవో విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో మధ్యాహ్నానికి ఉచిత ఇసుక పాలసీపై ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. అధికారుల మధ్య సమన్వయ లోపమే జీవో విడుదలకు ఆలస్యం అని కింద స్థాయి అధికారులు తెలిపారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేయగా.. అందుకు అనుగుణంగా జిల్లాల యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేసింది. ముందుగా అన్ని చోట్లా స్టాక్ ఉన్న కేంద్రాల్లో ఇసుక డంప్‌ల నుంచి ఉచితంగా ఇసుకను అందిస్తుంది. ఇందుకోసం రూపాయి కూడా చెల్లించ నవసరం లేదు. అయితే, నిర్వహణ ఖర్చుల కింద టన్నుకు రూ.20, సీనరేజ్ కింద టన్నుకు రూ.88 వసూలు చేస్తారు. నిల్వ కేంద్రాల నుంచి తరలించే ఇసుకకు వే బిల్లులు జారీ చేస్తారు. అదే వాగులు, వంకలు, చిన్న చిన్న నదుల్లోని ఇసుకను ఎండ్ల బండ్ల ద్వారా ఫ్రీగా తీసుకెళ్లొచ్చు. సమీప గ్రామాల ప్రజలు తమ నిర్మాణ అవసరాలు, అక్కడి ప్రభుత్వ నిర్మాణాలకు ఎండ్ల బండ్ల ద్వారా మాన్యువల్‌గా ఇసుకను తరలించుకోవచ్చు. ఇప్పటివరకూ కాంట్రాక్టర్లు కొన్ని జిల్లాల్లో చిన్న నదుల్లో సైతం ఇసుక తవ్వి విక్రయించేవారు. అయితే, నూతన ప్రభుత్వ నిర్ణయంతో ఉచితంగానే ప్రజలకు ఇసుక అందనుంది. ఇసుక అక్రమ తవ్వకాలపై ప్రభుత్వం నిఘా ఉంచుతుంది. కమర్షియల్ అవసరాల కోసం ఎవరైనా లారీల్లో ఇసుకను భారీగా తరలించేందుకు యత్నిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు చేపడతారు. సామాన్యులకు అందుబాటులో ఉండేలా.. అక్రమ రవాణా జరగకుండా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. ఆయా జిల్లాల్లో ఇసుక నిల్వలన్నీ కలెక్టర్లు స్వాధీనం చేసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 43 లక్షల టన్నుల నిల్వలు ఉన్నట్లు గనుల శాఖ అధికారులు అంచనా వేశారు. సెప్టెంబర్ వరకూ 88 లక్షల టన్నుల అవసరం ఉంటుందని, ఏడాది కాలానికి 3.20 కోట్ల టన్నుల ఇసుకకు డిమాండ్ ఉంటుందని అంచనా వేశారు. సోమవారం నుంచి ఆయా జిల్లాల్లోని నిల్వ కేంద్రాల్లో ఎంత మేరకు ఇసుక అందుబాటులో ఉంటుందో కలెక్టర్లు ప్రకటించనున్నారు. దీన్ని ఎవరి పర్యవేక్షణలో అందజేయాలో కలెక్టర్లు, స్థానిక ఇసుక కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. నిల్వ కేంద్రాల్లో ఇసుక ధర తెలిసేలా బ్యానర్లు ఏర్పాటు చేస్తారు. రీచ్ నుంచి దూరంగా ఉన్న నిల్వ కేంద్రానికి ఇసుక తరలించి ఉంటే రవాణా ఖర్చు కింద టన్నుకు, కి.మీకు రూ.4.90 పైసలు.. నిర్వహణ ఖర్చు కింద టన్నుకు రూ.20 తీసుకోనున్నారు. వీటన్నింటికీ కలిపి 18 శాతం జీఎస్టీ వేస్తారు. స్టాక్ పాయింట్లలో అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని అక్కడ ఇసుక ఎంతనేది కలెక్టర్లు నిర్ణయిస్తారు. కాగా, ఉభయ గోదావరి, గుంటూరు జిల్లాల్లో బోట్స్‌మెన్ సొసైటీల ద్వారా తవ్వించిన ఇసుక టన్నుకు రూ.225 చొప్పున తీసుకోనున్నారు.అయితే, ఉచిత ఇసుకకు దరఖాస్తు చేసుకునేందుకు ఎలాంటి అధికారిక సమాచారం లేకపోయినప్పటికీ.. అధికారిక పోర్టల్‌ను అధికారులు సిద్ధం చేశారు. ఇందులోనే దరఖాస్తు చేసుకునే ఛాన్స్ ఉండొచ్చు. ఉచిత ఇసుకకు సంబంధించిన పూర్తి వివరాలు సైతం ఇందులో ఉంటాయని తెలుస్తోంది. కాగా, రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలు కావడంపై భవన నిర్మాణ కార్మికులు, గుత్తేదారులు, సామాన్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ వ్యయం తగ్గుతుందని.. తమకు ఉపాధి లభిస్తుందని కార్మికులు చెబుతున్నారు.

# కాబోయే సీఎం కోసం రేసులో నలుగురు



అమరావతి,నిన్ననే 2024 ఎన్నికల కురుక్షేత్రం ముగిసింది. ఇంకా బిగిసి అయిదేళ్ళు ఉన్నాయి. అయినా అపుడే 2029 అని అంతా అంటున్నారు. ఓడిపోయిన పార్టీలకు ఎన్నికలు మళ్లీ ఎంత త్వరగా వస్తే బాగుండు అని అనిపిస్తుంది. వైసీపీ అయితే అదే ఊపులో ఉంది. ఈసారి మేము పక్కాగా గెలుస్తామని ఓడిన రోజు నుంచే చెబుతోంది.జగన్ సైతం టీడీపీ దాడులు చేయిస్తోందని అధికారం మీకు శాశ్వతం అనుకుంటే పొరపాటు అని హెచ్చరిస్తున్నారు. ఇక వైసీపీ తీరు ఇలా ఉంటే కాంగ్రెస్ కూడా రేసులోకి దూకేసింది. వైఎస్ షర్మిలను ఏపీ సీఎం అని ఏపీకి వచ్చినపుడల్లా రేవంత్ రెడ్డి ఒకటికి పది సార్లు చెబుతున్నారు.ఆ మధ్యన ఆయన విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులను మద్దతుగా నిర్వహించిన సభలో కూడా షర్మిల కాబోయే సీఎం అన్నారు. వైఎస్సార్ జయంతి వేడుకలలో కూడా మళ్ళీ అదే మాట అన్నారు. అలా ఆయన అన్నప్పుడల్లా వైఎస్ షర్మిల చిరు నవ్వుతో ఆ మాటలను ఆస్వాదిస్తున్నారు.చిత్రమేంటి అంటే ఆమె ఈ రోజున ఎక్కడా గెలిచి తన సత్తా చాటుకోలేదు. ఆమె కడపలో పోటీ చేస్తే ఓట్ల శాతం బాగా తక్కువగా వచ్చింది.ఆమె ముందు ఎమ్మెల్యేగా గెలవాలి. తన నాయకత్వాన్ని జనంలో నిరూపించుకోవాలి. అపుడు కదా సీఎం ముచ్చట అన్న వారూ ఉన్నారు.జగన్ సీఎం అని వైఎస్సార్ మరణం తరువాత కాంగ్రెస్ లో కొందరు అన్న నాటికి ఆయన ఎంపీగా గెలిచి ఉన్నారు. ఇక జగన్ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి కూడా గెలిచి తన సత్తా చూపించారు. అలాగే ఉప ఎన్నికల్లో గెలిచారు. 2014, 2019 ఎన్నికల్లో గెలిచారు. ఇలా గెలిచిన వారి విషయంలో సీఎం అంటే చెల్లుతుంది కానీ షర్మిలను ఊరకే సీఎం అంటే ఎలా అన్న వారూ ఉన్నారు. సరే కాంగ్రెస్ పార్టీ ఏపీలో గెలిస్తే షర్మిలే సీఎం అని అనుకోవడానికి ఎవరికీ అభ్యంతరం లేదు అని అనుకున్నా ఏపీ సీఎం సీటు ఖాళీగా ఉందా అన్న చర్చ సాగుతోంది.ఈ రోజుకు టీడీపీ కూటమి ప్రభుత్వం బలంగా ఉంది. చంద్రబాబు శక్తిమంతుడైన సీఎం గా ఉన్నారు. ఇక టీడీపీలో భావి వారసుడు నారా లోకేష్ సీఎం కావాలని చూస్తున్నారు. ఆయన గతంలో రెండేళ్ళ పాటు మంత్రిగా పనిచేశారు. ఇపుడు మళ్లీ మంత్రిగా బాబు కేబినెట్ లో చేరారు. బాబు తరువాత లోకేష్ సీఎం ఆ పార్టీ వారు గట్టిగా నమ్ముతున్నారు. 2029లోనూ టీడీపీ విజయం తథ్యమని కూడా అంటున్నారు. సో కాబోయే సీఎం ఎవరు అంటే లోకేష్ అన్నది టీడీపీ మాట.ఇక జనసేన నుంచి చూస్తే సీఎం అంటే పవన్ కళ్యాణ్ అని అంటున్నారు. ఆయన ఇపుడు ఉప ముఖ్యమంత్రి. సీఎం పదవికి అడుగు దూరంలో ఉన్నారు అని కూడా ఆయన అభిమానులు సంబరంగా చెబుతున్నారు. 2029లో ఆరు నూరు అయినా పవన్ సీఎం కావాల్సిందే అని కూడా వారు బల్ల గుద్దుతున్నారు. అలా అనుకుంటే కనుక 2029 నాటికి ఏపీ సీఎం గా పవన్ తప్ప మరోకరికి చాన్సే లేదు అని అంటున్నారు.ఇక 2029లో సీఎం సీటుకు రేసులో ఉన్న వారు జగన్ షర్మిల, పవన్ నారా లోకేష్ అని చెప్పాల్సి ఉంటుంది. ఈ నలుగురూ కాబోయే సీఎంలుగా ఈ రోజు నుంచే ఉన్నారు. మరి జనాలు ఎవరికి పట్టం కడతారో చూడాల్సి ఉంది. ఏది ఏమైనా ఇంకా ఓటేసిన వేలికి సిరా గుర్తు ఆరలేదు కానీ 2029 సీఎం పదవి గురించి ఆలోచిస్తున్నారు అంటే వామ్మో పాలిటిక్స్ అని అనుకోవాల్సిందే.

# డాలర్ దెబ్బకు రూపాయి విలవిల...



ముంబయి,అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. ఇది మరింతగా అగాథంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డాలర్ విలువ రూ.83.47కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యధేచ్చగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నం టడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి రూ.83.47 వైపు చూస్తున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్న ప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయం గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది జూన్‌లో భారత ఎగుమతుల కంటే దిగుమతులు అధికంగా చోటు చేసుకోవడం.. రికార్డ్ స్థాయిలో వాణిజ్య లోటు పడటంతో రూపాయిపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. డాలర్‌తో రూపాయి విలువ ఇంతటితోనే ఆగుద్దని అనుకోవడానికి లేదని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లోనూ మందగమన భయాలు, అధిక చమురు ధరలు, అంతర్జాతీయ ప్రతికూల అంశాలు, ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడం, ఆర్బిఐ వద్ద మారకం నిల్వలు తగ్గిపోవడం తదితర అంశాలు రూపాయిని కుదేలు చేస్తున్నాయి. రూపాయి పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో దిగుమతి ఆధారిత అనేక ఉత్పత్తుల ధరలు భారీగా పెరగనున్నాయి. చమురు ధరలు ఎగిసిపడనున్నాయి. అధిక ధరలతో ఇప్పటికే ప్రజలు తీవ్ర బెంబేలెత్తుతున్నారు. విదేశీ అప్పులు తీవ్ర భారం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మరింత పన్నుల భారాన్ని మోపనుంది. ద్రవ్యోల్బణం ఎగిసిపడనుంది. వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఈ చర్యలను కట్టి చేసేందుకు ఆర్థిక ప్రణాళికలు అవసరం. విదేశాల నుంచి దిగుమతలుపై కఠిన ఆంక్షలు విధించాల్సిందే. అలాగే మన పంట విధానాలను సమీక్షించి ఎగుమతులను ప్రోత్సహించాలి. కరెంట్ ఖాతా లోటు, వాణిజ్య లోటు వాటి లోతెంతో చూపిస్తున్నాయి. విదేశీ రుణం పెరిగి పోయింది. రూపాయి నిలువునా పతనమయ్యింది. వీటికితోడు చమురు, పెట్రో కంపెనీలపై రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని తెచ్చేందుకు పన్నులు వడ్డించారు. బంగారంపై సుంకాలు వేసి ధరలు పెంచేశారు. జీఎస్టీ మినహాయింపులో ఉన్న నిత్యావసరాలపై కూడా పన్ను వేశారు. ఆర్థిక మంత్రి చెప్పినట్టు కేంద్ర ప్రభుత్వానికిది ఇప్పుడు అసాధరణ పరిస్థితే. ఆర్థిక వ్యవస్థను ఎలా గాడిన పెట్టాలో దిక్కుతోచని స్థితి ఏర్పడింది. వచ్చే కొద్ది నెలల్లో అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు మాంద్యంలో చిక్కుకొంటే, భారత ఆర్థిక వ్యవస్థ సైతం తీవ్ర సంక్షోభంలోకి జారుకొం టుందని విశ్లేషకులు అంటున్నారు. బ్యాంకింగ్, కరెన్సీ, రుణ సంక్షోభాలు ముంచెత్తుతాయని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. కేంద్ర తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే వృద్ధి రేటు కుప్పకూలు తుందని రిజర్వ్‌బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ రాజన్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు.

# డిగ్రీలు చేతికొస్తున్నా నైపుణ్యాలు కరవు



న్యూఢిల్లీ, దేశీయ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అసరముందని గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత విద్యావిధానానికి అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు భారతీయ విద్యా ప్రపంచానికి వెలుగుదివ్వెగా ఉండేది. విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేసేలా శిక్షణ ఉండేది. కేవలం చదువలే గాకుండా అన్నిరంగాల్లో ఆరితేరేలా చేసేది. గురుకుల విద్యా విధానంలో అలాంటి అద్భుతాలు ఉండేవి. ఆనాడే అందరికీ ఒకే తరహా విద్యావిధానం అమల్లో ఉండేది. బ్రిటిషర్ల పాలన మొదలయ్యాక మన గురుకులాలను పాతరేశారు. మెకాలే తరహా విద్యావిధానం పట్టుకుని మనం ఇంకా పాకులాడడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం పెరగడం లేదు. దీనికితోడు నీట్ పరీక్షల అవతకవలు విద్యార్థులను మానసిక ఆందోళనకు గురి చేస్తోంది. ఒత్తి పరీక్షల్లో పడి విద్యార్థులు అసువులు బాస్తున్నారు.ఇదే విషయాన్ని ప్రధాని సహా మేధావులు కూడా అంగీకరిస్తున్నారు. అయితే దీనిని మార్చే ప్రక్రియను చేపట్టడం ద్వారా భారతీయ విద్యను అంతర్జాతీ స్థాయిలో పోటీపడేలా చేయాలి. బ్రిటీష్ వాళ్లు తమ అవసరాలను తీర్చుకోవడానికి అనుగుణంగా బానిస వర్గాన్ని సృష్టించే విద్యా విధానాన్ని దేశంలో అమలు చేశారు. జాతీయ విద్యా విధానం అమలుకు సంబంధించి జరుగుతున్న ప్రయత్నాలను వేగవంతం చేయాలి. కేవలం డిగ్రీ పట్టాలను అందిచడమే కాకుండా దేశాన్ని ముందుకు నడిపే మానవ వనరులను అదించేలా విద్యా వ్యవస్థ ఉండాల్సి అవసరం గుర్తించాలి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో కొన్ని మార్పులు జరిగాయి. అయితే ఇంకా చాలా మార్పులు చేయాల్సిన అవసరముంది. ఇప్పుడు పిల్లలంతా ఇతరులపై పోటీ పడేందుకు గూగుల్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రతిదీ గూగుల్‌లో సర్చ్ చేయడం అలవాటు చేసుకున్నారు. శారీరక శ్రమతో పాటు మానసిక ధృఢత్వాన్ని ప్రస్తుత విద్యావిధానంలో అమలు కావడం లేదు. మన విద్యా ప్రాంగణాలలో అలాంటి పిల్లలకు అవసరమైన వాతావరణం కల్పించాల్సి ఉంది. ఎన్ఇపి ద్వారా భారతీయ భాషల్లో విద్యనభ్యసించేందుకు తలుపులు తెరుచుకోవాలి. ప్రపంచ విద్యాభ్యాస గమ్యస్థానంగా భారత్ ఎదిగేలా చేయాలి. ఎంతసేపూ మనం విదేశాలకు వెళ్లకుండా మనవద్దకే వచ్చేలా చేయగలగాలి. గతేడాది యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి), బెనారస్ హిందూ యూనివర్సిటీతో కలిసి కేంద్ర విద్యాశాఖ మూడు రోజుల పాటు ఈ సదస్సును నిర్వహించింది. అప్పట్లో వలస పాలకుల సొంత అవసరాలు తీర్చుకోవడమే ఆ విద్యా వ్యవస్థ లక్ష్యంగా మారింది. ఇప్పటికీ చాలా వరకు మార్పు లేకుండానే అది కొనసాగుతోంది. విద్యావ్యవస్థ అంటే కేవలం డిగ్రీ హోల్డర్లను ఉత్పత్తి చేయడమే కాదు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన మానవ వనరులను అందించాలన్న లక్ష్యం కావాలి.డిగ్రీల కోసం కాకుండా, భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌గా తమను తాము రూపొందించుకునేందుకు యువత సిద్ధం కావాల్సి ఉంది. విద్యా వ్యవస్థను సంకుచిత ఆలోచనల నుంచి బయటికి తీసుకురావాలి. అప్పుడే మన లక్ష్యం నెరవేరగలదు. అందుకు మానవవనరులను అభివృద్ధి చేసే విద్యావిధానం రావాల్సి ఉంది. చదువు ఏదయినా స్వశక్తితో నిలబడగలిగేలా పౌరులను తీర్చిదిద్దగలగాలి.

# ఆ జిల్లాలో పాల కంటే మందుకే ఎక్కువ గిరాకీ..!



మెదక్, మెదక్ జిల్లాలో పాలు, టీ, కాఫీ రూపంలో రోజూ సుమారు 1200 లీటర్ల పాలు తాగుతుండగా.. మద్యం వాడకం మాత్రం దానికి రెట్టింపుగా ఉంది. పాలకు రెండు రేట్లు అధికంగా విస్కీ, బ్రాందీ, బీర్, వైన్ ఇలా అన్ని రకాల లిక్కర్ కలిపి దాదాపు 30వేల లీటర్ల వరకు మందుబాబులు తాగేస్తున్నారు. ఒకప్పుడు ఉదయం లేవగానే టీ లేనిదే మహిళలు, ప్రజలు పొలం పనులకు వెళ్లేవారు కాదు. అయితే మందు ఎప్పుడో ఒకసారి ముట్టుకునే వారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా ఎప్పుడు తెల్లవారుతుందా.. 10 గంట లు ఎప్పుడు అవుతుందా అని ఎదురుచూస్తున్నారు మందుబాబులు. ఇదిలావుండగా పట్టణాలతోపాటు పల్లెల్లో కూడా మద్యం దుకాణాలు వెలియడంతో ఇక మందుకు తక్కువేమిలేదు అన్నట్టు ఉంది. కొన్ని సంవత్సరాలుగా మద్యం తాగే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. వృద్ధులతో పోటీగా యువత కూడా మద్యానికి అలవాటు పడడడంతో అమ్మకాలు జోరందుకున్నాయి.

ఆరు నెలల్లో రూ.291కోట్ల లిక్కర్ అమ్మకాలు

మెదక్ జిల్లాలో 49 మద్యం దుకాణాలు, 4 బార్లు ఉన్నాయి. జనవరి నుంచి జూన్ వరకు రూ.291.31 కోట్ల వ్యాపారం జరిగింది. ఇదీ మరింత పెరిగి సెప్టెంబర్ వరకు రూ.350 కోట్లకు చేరనుంది. ఒక విస్కీ, బ్రాందీ ఫుల్ బాటిల్ 750 ఎంఎల్ అంటే 12 ఫుల్ బాటిళ్లతో కూడిన కాటన్‌లో 9 లీటర్ల మద్యం ఉంటుంది. ఈ విధంగా ఆరు నెలల్లో అమ్మిన కాటన్లు 300312 విక్రయించారు. ఒక్కో బీర్ 650 ఎంఎల్, ఒక్కో పెట్టెలో 12 బీర్ల చొప్పున లెక్కిస్తే 7.8 లీటర్లు. ఆరు నెలల్లో అమ్మిన బీరు కేసులు 4,66,549 మద్యం మందుబాబులు తాగినట్లు లెక్కా.మొత్తంగా ఆరు నెలల వ్యవధిలోనే రూ.291.31 కోట్ల వ్యాపారం జరిగింది.

రోజూ 1200 లీటర్ల పాలు అమ్ముతున్నారు..

మెదక్ జిల్లాలో రోజూ 1200 లీటర్ల పాలు అమ్ముతున్నారు. జిల్లాలో 120 కేంద్రాలు ఉండగా, ఇందులో 7 బీఎంసీ(చిన్న తరహా పాత శీతల కేంద్రాలు) ఉన్నాయి. మెదక్, రామాయంపేట, చేగుంట, వడియారం, పాపన్నపేట, పెద్దశంకరంపేట, రేగోడ్, కౌడిపల్లి కేంద్రాలు నడుస్తున్నాయి. మొత్తంగా 1600 మంది రైతులు రోజూ పాల ను కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు. ఇంట్లో పాలు తాగే చంటి పిల్లలున్నా, ఇన్ని హొటళ్లు, టీ పాయింట్లు నడుస్తున్నా ఒక్కొక్కరు రోజుకు రెండు లేదా మూడు సార్లు టీ, కాఫీ తాగుతున్నా మెదక్ జిల్లాలో రోజూ 1200 లీటర్ల పాలు మాత్రమే అమ్ముడుపోతున్నాయి. ప్రస్తుతం లీటరు పాల ధర రూ.60 పలుకుతున్నది.

పాలకు మించి మద్యం తాగేస్తున్నారు..

సంగారెడ్డి:ఆరోగ్యకరమైన పాలకంటే లిక్కర్ అమ్మకాలు సంగారెడ్డి జిల్లాలో జోరుగా సాగుతున్నాయి. దీంతో పాలకంటే మద్యం అమ్మకాలు పదింతలు పెరిగాయి. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకారం ప్రతిఒక్కరూ 180 మిల్లీలీటర్ల నుంచి 260 మి.లీటర్ల పాలు తాగాలి. జిల్లాలో ప్రతిరోజూ 50వేల లీటర్లకుపైగా పాల అమ్మకాలు జరుగుతున్నాయి. విజయ డెయిరీ రోజూ 4892 మంది నుంచి 9545 లీటర్ల పాలు సేకరించి అమ్ముతుంది. ఇతర డెయిరీలు, డెయిరీ వ్యాపార సంస్థలు రోజూ 20వేల లీటర్ల వరకు పాలు అమ్మకాలు జరుపుతున్నాయి. అయితే పాల ను మించి జిల్లాలో మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. రోజూ 70వేల లీటర్లకుపైగా మద్యాన్ని మందుబాబులు తాగేస్తున్నారు. దీంతో మద్యం అమ్మకాలు 20 శాతం పెరిగాయి. రోజూ జిల్లాలో రూ.5 కోట్ల వరకు మద్యం అమ్మకాలు సాగుతున్నాయంటే మ ద్యంప్రియులు పాలపై కంటే మద్యంపై ఎంత ఖర్చు చేస్తున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. సంగారెడ్డి జిల్లాలో గతేడాదిలో 90,9,042 కేసుల మద్యం, 13,38, 822 కేసుల బీర్లు అమ్ముడుపోయాయి.వీటి విలువ రూ.900 కోట్ల వరకు ఉంటుంది. డిసెంబర్ 2023 నుంచి జూన్ 2024 వరకు సంగారెడ్డి జిల్లాలో 10,4, 4643 కేసుల లిక్కర్, 14,12,274 కేసుల బీర్లు అమ్ముడుపోయాయి. వీటి విలువ రూ.1002. 01 కోట్లు ఉంటుంది. గతేడాదితో పోలిస్తే సంగారెడ్డి జిల్లాలో లిక్కర్ అమ్మకాలు 20శాతంపైగా పెరిగాయి. లిక్కర్ అమ్మకాలు 14.92 శాతం, బీరు అమ్మకాలు 5.49 శాతం

# నలభయ్యేళ్ళ తరువాత మేయర్ పీఠం టీడీపీకి ?



విశాఖ: విశాఖ మెగా సిటీ. విశాఖ ఏపీలోనే అతి పెద్ద నగరం. వైసీపీ రాజధాని అని ప్రకటించింది కానీ అలా కాకపోయినా విశాఖ వచ్చిన కొరత ఏమీ లేదు. రాజధాని రాజసం విశాఖకు ఎపుడూ ఉంది. అలాంటి విశాఖలో మేయర్ ఎన్నికలు అనేక సార్లు జరిగితే టీడీపీకి పీఠం దక్కింది మాత్రం ఒకే ఒకసారి అన్నది చరిత్రలో ఉన్న నిజం.టీడీపీ ఆవిర్భావం ముందు విశాఖ కార్పోరేషన్ గా ఎదిగాక తొలి ఎన్నికల్లో బీజేపీ గెలిచి మేయర్ పీఠం దక్కించుకుంది. టీడీపీ అధికారంలోకి వచ్చాక లోకల్ బాడీస్ ని ఎన్నికలు జరిపించారు ఎన్టీఆర్. అలా 1987లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ తొలిసారి మేయర్ పీఠం దక్కించుకుంది.ఆ తరువాత 1995,2000, 2007 లలో జరిగిన ఎన్నికల్లో వరసగా మేయర్ పీఠం కాంగ్రెస్ నే వరించింది. ఇక 2012 తరువాత నుంచి ఎన్నికలు జరిపించలేదు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చింది. హుదూద్ తుఫాన్ సమయంలో చంద్రబాబు ప్రభుత్వం విశాఖ ప్రజలకు అండగా ఉండి ఎన్నో సహాయ కార్యక్రమాలు చేసింది.అదే ఊపులో ఎన్నికలు పెడితే గెలుస్తామని చెప్పినా టీడీపీ పెద్దలు పట్టించుకోలేదు. అలా టీడీపీ టీర్మ్ గడచిపోయింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక 2021లో ఎన్నికలు పెట్టి విశాఖ మేయర్ పీఠాన్ని దక్కించుకున్నది. ఇప్పటికి మూడున్నరేళ్లుగా వైసీపీ మేయర్ అధికారంలో ఉన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో నాలుగేళ్లకు కానీ లోకల్ బాడీస్ లో అవిశ్వాసం పెట్టకూడదు అని చట్టం చేశారు. దానిని ఇపుడు టీడీపీ సవరించాలని చూస్తోంది. అలా మూడేళ్లకు కుదిస్తే ఏపీలో చాలా కార్పోరేషన్లు టీడీపీ పరం అవుతాయని భావిస్తున్నారు. అందులో విశాఖ కార్పోరేషన్ ఒకటి ఉంటుందని అంటున్నారు. వైసీపీకి కార్పోరేషన్ లో బలం ఉంది కానీ వారిలో చాలా మంది టీడీపీ వైపు చూస్తున్నారు అని అంటున్నారు. దాంతో వారిని దగ్గరకు తీసుకుని మరీ విశాఖ మేయర్ పీఠం కొట్టాలని టీడీపీ నేతలు వ్యూహ రచన చేస్తున్నారు.మేయర్ పీఠాన్ని దక్కుంచుకుంటే కనుక టీడీపీ నాలుగు దశాబ్దాల కోరిక తీరినట్లు అవుతుంది. గతంలో దగ్గరకు వచ్చి మరీ మేయర్ పీఠం జారిపోయింది. విశాఖలో టీడీపీకి ఎంతో బలం ఉన్నా మేయర్ పీఠం మాత్రం ఇంతకాలం దక్కలేదు అన్న వెలితి ఉంది. ఇపుడు అది తీరనుంది అని అంటున్నారు. పాతికేళ్ళ తరువాత విశాఖ ఎంపీని రికార్డు స్థాయి మెజారిటీతో గెలుచుకున్న టీడీపీకి ఇపుడు మేయర్ పీఠం మీద గురి ఉంది అని అంటున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com